# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 343, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 25 - ఫిబ్రవరి - 2025


## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికలు..




ఆంధ్రప్రదేశ్‌లో ఐదు, తెలంగాణలో ఐదు స్థానాలకు ఎన్నికలు

మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో చెరో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ఖరారు

## డబ్బులు పడ్డాయోచ్..




పాట్నా, ఫిబ్రవరి 24: ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద 19 వ విడత నగదును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. సోమవారం బిహార్‌లోని భాగల్‌పూర్‌లో రూ. 22 వేల నగదును ప్రధాని మోదీ విడుదల చేశారు. దీని ద్వారా 9.80 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనుంది. ఇక 18వ విడతలో.. 2023, అక్టోబర్ 5వ తేదీన మహారాష్ట్రలోని వాషిమ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ నగదు విడుదల చేశారు. ఈ విడతలో దాదాపు 9 కోట్ల మంది రైతల ఖాతాల్లో

## తెలంగాణలో రేపటి నుండి మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్!




ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం

రేపు సాయంత్రం నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బంద్

మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు కూడా బంద్

## ఆయన నాయకత్వం చాలా అవసరం..



- "ఒక వ్యక్తి ధైర్యం మెజార్టీ కలిగిస్తుంది" లీ క్వాన్ యూ దీనికి పరిపూర్ణ చిహ్నం,
- నాయకత్వం ద్వారా దేశం ఆకాంక్షలను వాస్తవంగా మారుస్తుందని
- భారతదేశ సంబంధాన్ని బలోపేతం చేస్తుందని పవన్

## తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు గెలవాలి: నారా లోకేశ్

- ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్
- నేడు ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమీక్ష
- ప్రచారానికి అతి తక్కువ సమయం ఉందని వెల్లడి
- టెక్నాలజీ వాడుకుని ఓటరుకు చేరువ కావాలని సూచన




ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారానికి అతి తక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతి ఓటరును అభ్యర్థించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్ లకు వచ్చి మిగతా..2లో

## 19వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

9.7 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లను విడుదల చేసిన కేంద్రం

ఒక్కో రైతుకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.6 వేలు



రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం-కిసాన్ నిధులు సోమవారం జమ అయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 19వ విడత నిధులను ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ.22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

## జగన్ తో భేటీ అయిన మాజీ మంత్రి రోజా




- తాడేపల్లిలోని జగన్ నివాసంలో ఆయనను కలిసిన రోజా
- గాలి జగదీశ్ ను పార్టీలో చేర్చుకోవాలనుకుంటున్న హైకమాండ్!
- ఇదే అంశంపై జగన్, రోజా మధ్య చర్చ జరిగినట్టు సమాచారం

## ఏపీలో మిర్చి రైతుల పరిస్థితిపై కేంద్రానికి చంద్రబాబు లేఖ

- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తోనూ మాట్లాడిన ఏపీ సీఎం
- క్వింటా మిర్చికి రూ.11,781 ధర ప్రకటించిన కేంద్రం
- 2024-25 సీజన్ లో పండిన మిర్చికి వర్తించేలా తాజా ఉత్తర్వులు




ఏపీ మిర్చి రైతుల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల కేంద్రానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తోనూ మిర్చి రైతుల అంశంపై మాట్లాడారు. ఈ నేపథ్యంలో, చంద్రబాబు ప్రయత్నాలు ఫలించాయి. ఏపీ మిర్చి రైతుల పట్ల కేంద్రం సానుకూలంగా స్పందించింది. క్వింటా మిర్చికి రూ.11,781 ధర ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద ఈ మేరకు మిర్చికి ధరను ప్రకటించింది. ఈ ధరను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం చెరి సగం భరించనున్నాయి. కాగా, ఏపీ నుంచి 2.58 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరణకు కేంద్రం అవకాశం కల్పించింది. 2024-25 సీజన్ లో పండిన మిర్చికి వర్తించేలా తాజా ఉత్తర్వులు నెల రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలుస్తోంది.

## జగన్‌కి ఝలక్ ఇచ్చిన అసెంబ్లీ..

- బడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝలక్
- అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం
- సభలో మీ పార్టీకి సంఖ్య బలం లేకుంటే ఈ హోదా కేటాయించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం
- సమావేశాలకు హాజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్‌కు ఉందని



అమరావతి, ఫిబ్రవరి 24: అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు బడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝలక్ ఇచ్చారు. ఈ రోజు అంటే.. సోమవారం ఉదయం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మాత్రమే చేశారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అంటే తొలి రోజు సోమవారం జరిగిన సెషన్ వర్కింగ్ డే కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. పార్లమెంటరీ మిగతా..2లో

## రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది




- ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు.
- 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు.
- ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ మిగతా..2లో

## వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు.. బండి సంజయ్‌కు రేవంత్ మాస్ సవాల్

కాంగ్రెస్‌కు ఓటు వేయండి...అబద్ధమనిపిస్తే మీకిష్టమైన వారికి ఓటు వేయండి.

రూ.6వేల కోట్లకు పైగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాలో వేశాం.

ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి

నేను మోదీతో కొట్లాడుతుంటే కేసీఆర్ సందేట్లో సడే మియలా నా కాళ్లు పట్టుకుని లాగుతున్నాడు.

మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలని తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం.




కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పార్ల మెంట్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వాడు కున్నారని.. గొర్రెల కుంభకోణాన్ని ఇప్పుడు ఎమ్మెల్సీ

మంచిర్యాల: ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, ఎన్నికల్లో వాడు కుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావును

## మేడిగడ్డ వ్యవహారం.. కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్..




- మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్,
- తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా?
- ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 24: మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరఫు అడ్వకేట్. మిగతా..2లో

# తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు గెలవాలి: నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్ చార్జి మంత్రులు, శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డినేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మండలపు రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రేపటి నుండి మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : తెలంగాణలో మద్యం దుకాణాలు మూడు రోజులు మూతపడనున్నాయి. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. తెలంగాణలోని ఏడు ఉమ్మడి జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు, ముందుగా రెండు రోజులు కూడా మద్యం దుకాణాలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో రేపటి నుండి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలు తెరుచుకోవని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25 సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు, బార్లు మూసివేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి.

# జగన్ తో భేటీ అయిన మాజీ మంత్రి రోజా

మొదటి పేజి తరువాయి

తాడేపల్లిలోని జగన్ నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఇటీవలి కాలంలో నగరి నియోజకవర్గంలో చోటుచేసుకున్న పరిణామాలపై వీరు చర్చించినట్లు సమాచారం. దివంగత గాలి ముద్దుకృష్ణమ నాయుడి రెండో కుమారుడు, నగరి నేత గాలి జగదీశ్ ను పార్టీలో చేర్చుకునేందుకు వైసీపీ అధిష్ఠానం సిద్ధమయిందనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్న సంగతి తెలిసిందే. తొలుత వచ్చిన వార్తల ప్రకారం ఇప్పటికే వైసీపీలో జగదీశ్ చేరాల్సి ఉంది. అయితే, రోజా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన చేరికకు బ్రేక్ పడిందని చెపుతున్నారు. ఈ నేపథ్యంలో, ఈ అంశంపై రోజాతో జగన్ చర్చించినట్టు సమాచారం. ఈ భేటీతో వైసీపీలో జగదీశ్ చేరికపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం నగరి నియోజకర్గంలో వైసీపీలో చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

# డబ్బులు పడ్డాయోచ్..

మొదటి పేజి తరువాయి

రూ. 20 వేల కోట్ల నగదు జమ అయిన విషయం విధితమే. రైతులకు పెట్టబడి, ఆర్థిక సాయంతోపాటు వారి జీవనోపాధిని మెరుగు పరచాలనే సదుద్దేశ్యంతో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019లో.. ప్రధాని మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. అది కూడా మూడు విడతలుగా.. రూ. 2 వేలు చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు 19 విడతల్లో దాదాపు రూ. 2 లక్షల కోట్లకు పైగా రైతుల ఖాతాలకు నగదును కేంద్రం జమ చేస్తోంది.

### పీఎం కిసాన్ లబ్ధిదారులు.. వారి జాబితాను ఇలా చూసుకోండి..

రైతులు తమ గ్రామం, జిల్లా, రాష్ట్రం ఆధారంగా యోజన లబ్ధిదారుల జాబితాను సులభంగా తనిఖీ చేసుకోవచ్చు. లభ్యమయ్యే సమాచారాన్ని తెలుసుకోవాలంటే.. ఈ క్రింది విధంగా వెళ్లాల్సి ఉంటుంది. ముందుగా అధికారిక వెబ్‌సైట్ /ను సందర్శించాల్సి ఉంటుంది.

# ఆయన నాయకత్వం చాలా అవసరం..

మొదటి పేజి తరువాయి

అమరావతి: “ఒక వ్యక్తి ధైర్యం మెజార్టీ కలిగిస్తుంది” లీ క్వాన్ యూ దీనికి పరిపూర్ణ చిహ్నం, సంపూర్ణ సంకల్పం, నాయకత్వం ద్వారా దేశం ఆకాంక్షలను వాస్తవంగా మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. సింగపూర్ సాధారణ మత్స్యకార గ్రామం నుంచి గ్లోబల్ పవర్‌హౌస్‌కు ప్రయాణించడం గొప్ప అని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. లీ క్వాన్ యూ దూరదృష్టి, నాయకత్వం, సంకల్పానికి నిదర్శనమని ప్రశంసించారు. హార్డ్ ట్రూత్స్ మరియు వన్ మ్యాన్స్ వ్యూ ఆఫ్ ది వరల్డ్ అనే ఆలోచనాత్మక బహుమతి కోసం రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ కాన్సులేట్ జనరల్ మిస్టర్ ఎడ్గార్ పాంగ్ మరియు కాన్సుల్ శ్రీమతి వైష్ణవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అమూల్యమైన పుస్తకాలు పాలన, నాయకత్వం గురించి లోతైన అంతర్దృష్టులను అందిస్తాయని చెప్పుకొచ్చారు. సింగపూర్, ఆంధ్రప్రదేశ్ మధ్య భాగస్వామ్య పురోగతి భవిష్యత్తును నిర్మించడానికి మా సంబంధాలను బలోపేతం చేయడానికి ఎదురు చూస్తున్నామని అన్నారు. ఇది భారతదేశ సంబంధాన్ని బలోపేతం చేస్తుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికలు..

ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు, తెలంగాణలో ఐదు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆ క్రమంలో మార్చి 3వ తేదీన ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. నామినేషన్ దాఖలకు మార్చి 10వ తేదీ ఆఖరుగా నిర్ణయించారు. అలాగే మార్చి 11వ తేదీన దాఖలైన నామినేషన్లను పరిశీలిస్తారు. అయితే నామినేషన్లు ఉపసంహరణకు గడువు మార్చి 13వ తేదీగా నిర్ణయించింది. మార్చి 20వ తేదీ ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5.00 గంటలకు ఓట్ల లెక్కింపు.. అనంతరం ఫలితాలు వెలువడనున్నాయి. ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియ మార్చి 24వ తేదీతో ముగియనుంది. ఇక ఈ ఏడాది మార్చి 29వ తేదీతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన పలువురు ఎమ్మెల్సీల పదవి కాలం ముగియనుంది. అంటే.. ఆంధ్రప్రదేశ్‌లో జంగా కృష్ణమూర్తి, దువ్వరపు రామారావు, పరుచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడుతోపాటు తెలంగాణలో మహబూబ్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మిర్జా రియాజుల్ హసన్‌ల పదవీ కాలం ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం కేంద్ర ఎన్నికల సంఘానికి అనివార్యమైంది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో చెరో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. పట్టభద్రుల కోటాలో జరుగుతోన్న ఈ ఎన్నికల్లో బరిలో దిగిన అభ్యర్థులు ఇప్పటికే తన ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఈ ఎన్నికల ఓట్లను మార్చి 3వ తేదీన లెక్కించనున్నారు. అదే రోజు ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికల నగరా మోగింది. పది స్థానాలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఖరారు చేసింది. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను వచ్చే మాసంలో విడుదల చేయనుంది. ఆ మాసాంతానికి ఈ ఎన్నికల క్రతువును సీఈసీ ముగించనుంది. మరోవైపు గతేడాది జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిలోని మూడు పార్టీలు మొత్తం164 అసెంబ్లీ స్థానాలకు గెలుచుకున్నాయి. వైసీపీకి కేవలం11 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోటాలో జరిగే ఐదు ఎమ్మెల్సీ స్థానాలను కూటమి ఖాతాలో పడనున్నాయి. అలాగే తెలంగాణలో సైతం కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. దీంతో రేవంత్ సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఇక ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ కొన్ని స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల జరిగితే ఐదు స్థానాల్లో మూడు లేదా నాలుగు స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడతాయి. ఇక ఒక స్థానం బీఆర్ఎస్ పరమయ్యే అవకాశాలున్నాయన్నది సుస్పష్టం.

# 11 మందితో వచ్చింది 11 నిమిషాల కోసమా..

అమరావతి, ఫిబ్రవరి 24: వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి విరుచుకుపడ్డారు. ఏపీ అసెంబ్లీలో జగన్, వైసీపీ సభ్యుల తీరుపై విమర్శలు గుప్పిస్తూ.. పలు ప్రశ్నలు సంధించారు. ఇక జనాలు ఛీ కొడుతున్నా వైసీపీ అధ్యక్షులు జగన్ తీరు మాత్రం మారలేదని విమర్శించారు. 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండటానికా అసెంబ్లీకి వచ్చింది అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల కన్నా తమకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా అని నిలదీశారు. “సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో అటెండెన్స్ కోసం వచ్చారా? - కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా ?” అంటూ వరుస ప్రశ్నలు వేశారు. ప్రజల శ్రేయస్సుకంటే.. వైసీపీకి పదవులే ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకున్నారన్నారు. వైసీపీ సభ్యులకు పదవులు ముఖ్యం కాదు అనుకుంటే.. ప్రజాసమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే .. మంగళవారం నుంచి అసెంబ్లీకి వెళ్ళాలని కోరుతున్నామన్నారు. సభకు వెళ్ళే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామాలు చేయాలని మరోసారి ఏపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. ఏపీ ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంపై షర్మిల మాట్లాడుతూ... గవర్నర్ ప్రసంగంలో పసలేదని... దిశా-నిర్దేశం అంతకన్నా లేదన్నారు. అన్ని అర్థసత్యాలు, పూర్తి అబద్ధాలు అని వ్యాఖ్యలు చేశారు.

# రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది

మొదటి పేజి తరువాయి

మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. ఇవాళ(సోమవారం) మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు.

ఆ పనులను నిలిపివేసింది..

పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు.బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను



కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.కేవలం రాజకీయం తప్పా పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టి లేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు.

### రేవంత్‌కు ఆ మాత్రం సోయి లేదు..

ఏపీలో ఇదే పరిస్థితి ఏర్పడితే మద్దతు ధర కోసం సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ మాత్రం సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోతే దాన్ని సందర్శించే సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని ఆగ్రహించారు. ప్రజలకు ఏం చేశారని ప్రచారం చేయడానికి వెళ్లారని నిలదీశారు. రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా కాలేదని చెప్పారు. రైతు భరోసా గ్రామాల్లో చాలా మందికి రాలేదని చెప్పుకొచ్చారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వాపోయారు. క్వింటా మిర్చికి రూ .25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా అండగా ఉండేది గులాబీ జెండానే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కవిత డిమాండ్ చేశారు.

# జగన్‌కి ఝలక్ ఇచ్చిన అసెంబ్లీ..

మొదటి పేజి తరువాయి

సంప్రదాయం ప్రకారం సమావేశాల ప్రారంభానికి ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం కస్టమరీ సెషన్ మాత్రమేనని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అయితే మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు సాంకేతికంగా ప్రారంభం కానున్నాయని వారు సోదాహరణగా వివరించారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డేగా పిలుస్తారని వారు తెలిపారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సెషన్‌కు హాజరైన.. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అదీకాక రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 క్లాజ్ 4లో వరుసగా 60 రోజులు సభ్యుడు.. సమావేశాలకు హాజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్‌కు ఉందని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ నిర్ణయించింది. దీంతో జగన్ మెడపై 60 రోజుల సభకు గైర్హాజర్ అనర్హత కత్తి వేలాడుతున్నట్లు అయింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభమైన కేవలం నిమిషాల వ్యవధిలోనే తాను అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. తనకు ప్రతిపక్ష హోదా కేటాయించని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయనతోపాటు మిగిలిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే బడ్జెట్ సమావేశాలు ఈ రోజు అంటే.. ఫిబ్రవరి 24 నుంచి



ప్రారంభమైనా.. సోమవారం కేవలం గవర్నర్ ప్రసంగం మాత్రమే జరిగిందని అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. కానీ టెక్నికల్‌గా రేపు అంటే.. మంగళవారం ప్రారంభమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ అసెంబ్లీని బాయ్ కాట్ చేసిన నేపథ్యంలో ఈ రోజు.. వైసీపీ సభ్యులు రికార్డులో చేసిన సంతకాలు పరిగణలోకి రావని వారు తెలిపారు. అలాంటి వేళ.. 60 రోజుల పాటు వైఎస్ జగన్‌కు అసెంబ్లీలో హాజరు లేకుంటే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వచ్చే అవకాశం లేకపోలేదని సుస్పష్టమవుతోంది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఇక జగన్ పార్టీకి కేవలం 11 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఆయన స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. అయితే సభలో మీ పార్టీకి సంఖ్య బలం లేకుంటే ఈ హోదా కేటాయించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. దాంతో ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అలాంటి నేపథ్యంలో వైఎస్ జగన్.. సోమవారం అసెంబ్లీని బాయ్‌కాట్ చేశారు.

# మేడిగడ్డ వ్యవహారం.. కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్..

మొదటి పేజి తరువాయి

అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా.. పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది.




అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే.. ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక.. పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరఫు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా? అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు.. సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

## వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు..

# బండి సంజయ్‌కు రేవంత్ మాస్ సవాల్

మొదటి పేజి తరువాయి

ఎందుకు తీసుకు రావడం లేదని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఎప్పుడు తీసుకువస్తారో బండి సంజయ్ చెప్పాలని నిలదీశారు. గొర్రెల స్కీమ్‌లో తాము కేసులు పెడితే ఈడీ మొత్తం ఫైళ్లను తీసుకెళ్లిందని...అందులో నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని నిలదీశారు. ఇవాళ(సోమవారం) మంచిర్యాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందకు పోటీ చేయడంలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రులు గుండెలపై చేయి పెట్టుకుని ఆలోచించాలని కోరారు. కేసీఆర్ కుటుంబమంతా పట్టభద్రులే...మీరు ఎవరికి ఓటు వేస్తున్నారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్లను పోగొట్టుకుని ఎనిమిది చోట్ల బీజేపీ ఎంపీలను గెలిపించారని ఆరోపించారు. గెలిచిన బీజేపీ ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఏమిటో... మోదీ ఇచ్చింది ఏమిటో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి అనుమతి ఎందుకు ఇప్పించలేదని సీఎం రేవంత్‌రెడ్డి అడిగారు.

### బీజేపీకి పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు



“ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి విషయంలో మేం చెప్పింది నిజమనిపిస్తే బీజేపీ నేతలకు పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు. ఐటీఐ టెక్నాలజీని ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశాం. పట్టభద్రులకు ఉద్యోగాలు రావాలని యంగ్ ఇండియా స్కిల్డ్ యూనివర్సిటిని ఏర్పాటు చేశాం. మోదీ నిర్లక్ష్యం వల్ల ఒలింపిక్‌లో ఒక్క స్వర్ణం కూడా దక్కలేదు.. అదే సౌత్ కొరియాలో 34వచ్చాయి, అందుకే మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలని తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ రావాలంటే పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలి. నాడు వరి వేస్తే ఉరి అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు... మేం అధికారంలోకి రాగానే అదే రైతులకు రూ. 500బోనస్ చెల్లిస్తున్నాం. కేసీఆర్ రైతు బంధును ఎగ్గొట్టి పారిపోతే.... రూ.6వేల కోట్లకు పైగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాలో వేశాం. పదేళ్లలో కేసీఆర్ ఎప్పుడైనా స్వయం సహాయక సంఘాలను పట్టించుకున్నారా... .?? ఆలోచించండి. పదేళ్లు కేసీఆర్‌ను చూశారు.. రూ.7లక్షల కోట్లు అప్పు చేశారు.. ఆయన చేసిన తప్పులకు ప్రతి నెలా రూ. 6500 కోట్ల వడ్డీ కడుతున్నాం.. ఏడాదికి రూ.75వేల కోట్ల భారం పడుతుంది. రాష్ట్రాన్ని నాశనం చేశాడు... కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారు... అంటే బీజేపీని గెలిపించాలనే కదా. రాష్ట్రాన్ని దివాళా తీయించి ఫామ్ హౌస్‌లో పడుకున్నాడు. నేను మోదీతో కొట్లాడుతుంటే కేసీఆర్ సందేట్లో సడే మియలా నా కాళ్లు పట్టుకుని లాగుతున్నాడు. ఇదంతా మోదీ కోసం కాదా. .?? నరేందర్ రెడ్డి ఒక వేళ ఓడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే నష్టం లేదు. మోదీకి నిజంగా ఎస్సీలపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు పార్లమెంట్లో చట్టం చేయడం లేదు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎందుకు మోదీని అడగడం లేదు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డినే. మూసీ ప్రక్షాళనకు అనుమతి ఇవ్వడం లేదు... ఇదేనా నీ నీతి కిషన్ రెడ్డి. రీజనల్ రింగ్ రోడ్డు కాకుండా ఎంపీ ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి కలిసి అడ్డు పడుతున్నారు” అని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేస్తాం: మహేష్ కుమార్ గౌడ్

మంచిర్యాల : పట్టభద్రులకు ఉద్యోగాలు ఇచ్చే సత్తా, చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మాటకు కట్టుబడి ఉండే పార్టీ అని తెలిపారు. తామిచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఇవాళ(సోమవారం) మంచిర్యాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పదేళ్లలో తన ఇంట్లో వారికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 56వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేస్తుందని హామీ ఇచ్చారు. బీజేపీ పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పి పట్టభద్రుల ఓట్లు అడగాలని అన్నారు. ఇది ఆశామాషి ఎన్నిక కాదు, పని చేసే వారికి పట్టభద్రులు పట్టం కట్టాలని కోరారు. పట్టభద్రుల భవిష్యత్‌కు పూచీ కాంగ్రెస్ ప్రభుత్వానిది.. ఆలోచించి ఓటు వేయాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ కు

రామాలయంలో ప్రత్యేక పూజలు ఘన సన్మానం



బాపట్ల జిల్లా: (శుభోదయం న్యూస్) : బాపట్ల చిల్ రోడ్ సెంటర్ రామాలయంలో బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ అయిన సందర్భంగా ప్రత్యేకలు పూజలు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లా స్థాయిలో కమిటీలు వేయటానికి సిద్ధంగా



ఉన్నామని, దీనికి పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు, అదేవిధంగా రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపి నన్ను సన్మానించిన దేవాలయ పూజారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు మంజూరు చేయండి - మండల వైకాపా



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : గత15 నెలలుగా కొత్తపెన్షన్ల మంజూరు కొరకు అర్హులైనలబ్ధిదారులుఎదురుచూస్తున్నారని,ప్రభుత్వంత్వరితగతిన అవసరమైనచర్యలుచేపట్టివృద్ధులు,వితంతువులు,వికలాంగులను ఆదుకోవాలనిమండలవైకాపానాయకులుప్రభుత్వానికివిజ్ఞప్తిచేశారు. ఈమేరకుమండలవైకాపాకన్వీనర్



మద్దిబోయినవీరరఘు ఆధ్వర్యంలోసోమవారం ప్రజావిజ్ఞప్తులదినంసందర్భంగాతాసిల్దార్ మలిశెట్టిసురేష్ బాబుకువినతిపత్రంఅందజేశారు. పైకార్యక్రమంలో ఎంపీపీమేకలసుజాత,జడ్పిటిసిమద్దిబోయినకీర్తన,మండల ఉపాధ్యక్షురాలుమద్దిబోయినపద్మ,జిల్లాఅధికారప్రతినిధిమేకల శ్రీనివాసులు,కావలినియోజకవర్గంఎస్సీసెల్ అధ్యక్షుడుకల్యాణ్, ఎంపీటీసీసభ్యులు,సర్పంచులు,వార్డుసభ్యులు,వైకాపానాయకులు కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

## రామలింగేశ్వరునికి మకరతోరణం



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలుమండలం విశ్వనాథరావుపేట రామస్వామిపాలెంలోవేంచేసియున్న శ్రీజ్ఞానప్రసూనాంబ రామలింగేశ్వరస్వామివారికి, గోపిశెట్టిఆదిశేషయ్యజ్ఞాపకార్థంవారి కుటుంబసభ్యులువేణుగోపాల్ పద్మావతి, సాయివిఠల్ శ్రావణి సుమారు25వేలరూపాయలువిలువచేసేమకరతోరణాలను బహుకరించినట్లుఆలయవ్యవస్థాపకఅధ్యక్షుడుబత్తులరవిచంద్ర తెలిపాడు. శివరాత్రిపర్వదినాన్నిపురస్కరించుకొనిసోమవారం బోగోలుకుచెందినప్రవాసభారతీయులుబచ్చుఅమరాచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బచ్చుకృష్ణకుమార్ సంధ్యదంపతులు, స్వామివారికి రుద్రాభిషేకం,విగ్నేశ్వరపూజలకుఉభయకర్తలుగావ్యవహరించినట్లు రవిచంద్రతెలిపారు.

## కనిగిరి మోడల్ స్కూల్ కి మౌలిక వసతులు కల్పించాలని

కలెక్టర్కి వినతి పత్రం అందజేసిన మోడల్ స్కూల్ చైర్మన్ పందింటి మోహన్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావ్, (శుభోదయం న్యూస్): కనిగిరి మోడల్ స్కూల్ కి మౌలిక వసతులు కల్పించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమమ్ అన్సారియా కి కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ పందిటి మోహన్ సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవన్లో గ్రీవెన్స్లో మోడల్ స్కూల్ లో ఉన్న సమస్యలపై అర్జీ అందజేయడం జరిగింది. స్కూల్ నందు ప్రహరీ నిర్మాణం, నీటి సమస్య, ఆరో తరగతి విద్యార్థులకు ఆరో తరగతి నుండి హాస్టల్ లో ప్రవేశం కల్పించాలని అదేవిధంగా బాలురుకు ప్రత్యేక హాస్టల్ను నిర్మించేందుకు ఏర్పాటు చేయాలని 10 వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల కొరకు ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున వారికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని, ఉపాధ్యాయులు లాంగ్ లీవ్, మెటర్నరీ లెవ్, చిల్డ్రన్ లీవ్ వంటి వినియోగించుకుంటున్నందున విద్యార్థులు చదువులలో వెనకబడే అవకాశం ఉన్నందున వారికి వెంటనే మరొక ఉపాధ్యాయులను కేటాయించి తరగతులు వెనుక పడకుండా సిలబస్ పూర్తి అయ్యే విధంగా ఉపాధ్యాయులను కేటాయించాలని, మోడల్ స్కూల్ వెనుక ఉన్న తిప్పన తొలగించి విషపురుగుల నుండి జంతువుల నుండి కాపాడాలని, విన్నవించడం జరిగింది ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పుడు అర్జెంటుగా ఏమి కావాలని అడగగా బస్సు సౌకర్యం, ప్రహరీని, నీటి సమస్య ఉన్నందున గార్ల పేట రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు సాగర్ పైపులైను ఏర్పాటు చేయాలని చైర్మన్ అడిగారు ఆ వసతులు కల్పిస్తామని డీఈవో ని పిలిపించి వెంటనే ఈ సమస్యలపై దృష్టి సారించాలని కలెక్టర్ డీఈఓ కి ఆదేశించారు.

# జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





, బాపట్ల: (శుభోదయం న్యూస్) : సోమవారం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష నిర్వహణపై వీక్షణ సమావేశం ద్వారా చీఫ్ సూపర్డెంట్లలతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుతాయని ఆయన అన్నారు. జిల్లాలో 36 సెంటర్లలో పరీక్షలు నిర్వహించము జరుగు తుందిని ఆయన అన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 19వేల219 మంది విద్యార్థులు హాజరవుతున్నారనిఆయన తెలిపారు. మొదటి రోజు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష, రెండవరోజు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగు తుందన్నారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం కొరకు ఏపీఎస్ఆర్టీసీ కు బస్సు బయలుదేరు స్థలము, పరీక్షా కేంద్రం వివరములను, బయలుదేరు సమయం తెలుపుతూ లేఖ వ్రాయాలన్నారు. విద్యార్థులకు ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ప్రతి విద్యార్థిని ఉదయం 8:30 కు పరీక్షా కేంద్రంలో ప్రవేశానికి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. 9 గంటల తర్వాత ఎవరిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడదని అన్నారు. పరీక్షా కేంద్రం చుట్టుపక్కల మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 144 సెక్షన్ నిర్వహించబడుతుందన్నారు. దీనికి సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ ఎమ్మార్వోలకు లేఖ వ్రాయలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు తక్కువ ఉంటే సంబంధిత ఎంఈఓ లకు తెలిపి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంకు నిర్దేశించిన సెట్ పేపర్లు 1,2,3 అనేది ఆ రోజు ఉదయం ఇవ్వబడు తుందన్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఆ ప్రకారంగా సెట్ ప్రశ్నపత్రాలను తీసుకోవాలని ఆయన తెలిపారు.సందేహాలు ఉంటే డిఇఓ తో సంప్రదించాలని చీఫ్ సూపరింటెండెంట్లకు ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు తీసుకొనుటకు ఉదయం 8 గంటలకు పేపర్ కస్టోడియన్లు అందరూ పోలీస్ స్టేషన్ కు వెళ్లాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు అందరూ ఉదయం 8:15 నిమిషాలకు పోలీస్ స్టేషన్ కు చేరుకోవాలన్నారు. 8:30 నిమిషాలకు ప్రశ్నా పత్రాలను బాక్స్ నుండి బయటకు తీయాలన్నారు. ఆ ప్రశ్న పత్రాలను పోలీసు వారి సహాయంతో నాలుగు చక్రాల వాహనంలో మాత్రమే ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు. ప్రశ్న పత్వాలను తీసుకు వెళ్లేటప్పుడు ఎవరైనా ఫోటోలు తీసిన యెడల, పేపర్ లీక్ అయిన ఎడల చీఫ్ సూప రింటెండెంట్లు బాధ్యత వహించా లన్నారు. ప్రశ్న పత్రము పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రానికి, జవాబు పత్రాలు పోస్ట్ ఆఫీస్ కు తీసుకువెళ్లడానికి రోజుకు రూ. 250 మంజూరు చేయబడుతుందన్నారు. ప్రశ్నపత్రం విద్యార్థికి ఇచ్చిన తర్వాత ప్రశ్నాపత్రం పై హాల్ టికెట్ నెంబర్ వేయించాలని ఆయన తెలిపారు. విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదు అన్నారు. పరీక్షలు సీసీ కెమెరా పర్యవేక్షణలో జరగాలన్నారు. ప్రతి పరీక్ష హాల్లో సీసీ కెమెరా ఉన్నాయో లేదో ముందుగా చూసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రం బయటకు తీసేటప్పుడు చీఫ్ సూపరింటెండెంట్, శాఖ పరి సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ప్రశ్న పత్రాలను నేరుగా చీఫ్ సూప రింటెండెంట్, పరీక్షల సిబ్బంది మాత్రమే ఇన్విజిలేటర్లకు అందజేయాలన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ లో ఒక అటెండర్ ను మాత్రమే వాడుకో వాలన్నారు. ఇతర సిబ్బంది ఎవరూ పరీక్షా కేంద్రంలో ఉండకూడదన్నారు. పరీక్షా కేంద్రంలో ఉండే ఇన్విజిలేటర్ల కు,అటెండర్ లకు ఫోటో గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.పరీక్ష జరిగే హాల్ కు చీఫ్ సూపరింటెండెంట్, డీఈవో తప్ప మరెవరు వెళ్లకూడదన్నారు. విద్యార్థులను 12 గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్ళుటకు అనుమ తించాలన్నారు. పరీక్ష రాసేటప్పుడు ఓఎంఆర్ షీట్ పై విద్యార్థి సంతకం చేయాలన్నారు. ఓ.ఎం.ఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ సంతకం చేసేటప్పుడు విద్యార్థి డేటా ఉందో లేదో చూసుకుని సంతకం చేయాలన్నారు. ఓ.ఎం.ఆర్ షీట్ పై విద్యార్థి హాల్ టిక్కెట్ నెంబరు వేసిన తర్వాత వారి నుండి హాల్ టికెట్ ను ఇన్విజిలేటర్ తీసుకోవాలన్నారు. విద్యార్థి జవాబు పత్రం ఇచ్చిన తర్వాత మాత్రమే హాల్ టికెట్ ను వారికి ఇవ్వాలన్నారు. పరీక్ష వ్రాసేటప్పుడు విద్యార్థిని తొందరపెట్టకూడదని ఆయన తెలిపారు. డిఇఓ తప్పనిసరిగా ప్రశ్న పత్రం అకౌంట్ నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమ తించబడవని ఆయన తెలిపారు. ఎవరి వద్దనైనా సెల్ ఫోన్ ఉన్న యెడల దానికి పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్ల దేనని తెలిపారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లకు పరీక్షల నిర్వహణకు సంబంధించి సెల్ ఫోన్ ఇవ్వబడుతుందని అన్నారు. ఆ ఫోన్ మాత్రమే వాడాలన్నారు. పిల్లలు ఎవరైనా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినచో నిబంధన మేరకు ఆయా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతి లేదన్నారు. అధికారులు ఎవరైనా పరీక్షా కేంద్రానికి వచ్చిన యెడల వారి వివరాలను విజిటర్స్ రిజిస్టర్ లో నమోదు చేయించాలని ఆయన తెలిపారు. జవాబు పత్రంలో 24 పేజీల బుక్ లెట్ ఉంటుందన్నారు. విద్యార్థికి బుక్ లెట్ ఇచ్చినప్పుడు 24 పేజీలు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోవాలని ఆయన తెలిపారు. వాటిలో పేజీలు తక్కువగా ఉన్న లేదా చిరిగిన వాటిని మార్చాలన్నారు. పేపర్ లీకేజ్ సమస్య రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. పేపర్ లీకేజీ వలన ప్రభుత్వ, రాష్ట్ర, జిల్లా పరిపాలన పరపతిని దెబ్బతీస్తుంది ఆయన అన్నారు. పేపర్ లీకేజ్ జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. చీఫ్ సూప రింటెండెంట్, శాఖపర సిబ్బంది వారికి ఇచ్చిన హ్యాండ్ బుక్ ప్రకారం నిబంధనలను తూచా తప్పక పాటించాలని తెలిపారు. ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ విద్యాధికారి ఎర్రయ్య, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కోదండరాం, జిల్లా పరిక్షా కమిటీ మెంబర్ సిహెచ్ సతీష్ బాబు, బి ఎ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషకుమారి, చీరాల ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీ అంగాంళ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం మహాశివరాత్రి మహోత్సవాలు!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా టంగుటూరు ట్రంక్ రోడ్లోని రావూరి సోమయ్య నగర్లో వేంచేసియున్న శ్రీ అంగాళ పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు నేటి నుండి మార్చి ఒకటో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు టి గౌతమ్ చంద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావన్మంది భక్తులు ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలియజేయడం జరిగింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం సబ్ యూనిట్ పరిధి లోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దోర్నాల లో సీజనల్ వ్యాధుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ సి హెచ్. రమేష్ బాబు, సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కూలర్ లు, ఫ్రిజ్ లు, పూల కుండీ లు, తొట్లు, కొబ్బరిబోండాల నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా వచ్చు మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధుల నివారణకు అవకాశం ఉంటుంది అని కూడా చెప్పారు. ప్రజలు దోమ తెరలు వాడాలని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రునాయక్ సూర్యకుమారి , పద్మ వతిలు,ఆరోగ్య కార్యకర్త లు వెంకటేశ్వరరెడ్డి, భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలిచెర్ల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సియస్ పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన పోలిచెర్ల నాయబ్ రసూల్ -గౌస్ బి గార్ల ద్వితీయ కుమారుడు పోలిచెర్ల ఖాజా హుసేన్ వివాహ వేడుకలో పాల్గోని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ సందర్భంగా ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారికి ఘనంగా స్వాగతం పలికి గుర్రం మీద ఊరేగింపుతో దుశ్శాలువ,పూలదండతో సత్కరించిన పెండ్లి కుమారుడి అన్న సియస్ పురం మండలం సోషల్ మీడియా కో-కన్వీనర్ పోలిచెర్ల షరీఫ్..ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,గ్రామ సర్పంచ్ సన్నపురెడ్డి ప్రకాష్ రెడ్డి,నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్,ఎస్సీ నాయకులు కటికల





వెంకటరత్నం,సర్పంచ్ బొట్ల చిరంజీవి,ఎంపీటీసీ షేక్ అబ్దుల్,షైక్ మహమ్మద్ హుస్సేన్,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను,మేడిబోయిన రమణయ్య,బీరం చిన్న పుల్లారెడ్డి,మునగాల ఈశ్వరయ్య,పులిమి ఆదినారాయణ,కేతనబోయిన శ్రీనివాసులు,సంగటి భాస్కర్,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,ఈర్ల శ్రీను,కంటూ కేశవ,మోటు తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట నమోదు సంఖ్య అవగాహన కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా' పెద్దదోర్నాల మండలం, :24.02.2025 న దోర్నాల మరియు చిన్నగుడిపాడు గ్రామాలలో రైతు విశిష్ట నమోదు సంఖ్య అవగాహనాకార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహసీల్దార్ శ్రీమతి . శాంతి గారు పాల్గొని రైతు విశిష్ట సంఖ్య యొక్క ముఖ్య ఉద్దేశ్యన్ని రైతులకు తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ పాల్గొని పథకం కింద 19 వ విడత




కింద 5709 మంది రైతు కుటుంబలకు 1.14 కోట్ల రూపాయలు ఈ రోజుగౌరవ ప్రధాన మంత్రి గారు,రైతులకు నగదు ను విడుదల చేయడం జరిగింది. కావున రైతు లందరు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ రెవిన్యూ అధికారులు, మరియు చిన్న గుడిపాడు గ్రామ రైతులు, దోర్నాల మండలంలోని రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి శివాలయాలు ముస్తాబు



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండలంలోని శివాలయాలు మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు ముస్తాబయ్యాయి. మండల పరిధిలో పలు ప్రాంతాల్లో ఉన్న పురాతన శివాలయాలను సంబంధిత ఉత్సవాల నిర్వహకులు భక్తుల సౌకర్యార్థం తీర్చిదిద్దుతున్నారు. సిద్ధులు నడయాడిన ప్రాంతంగా, బ్రహ్మర్షి విశ్వామిత్ర యజ్ఞం చేసిన ప్రాంతంగా చారిత్రక ప్రాశస్త్యంతో విరాజిల్లుతున్న సత్రశాల శైవ క్షేత్రంలోని పురాతన ఆలయం గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున ఆలయం అన్ని హంగులు పూర్తి చేసుకుని





భక్తుల దర్శనార్థం వేచి ఉంది. ప్రకృతిలో నిద్రాణమై ఉన్న శివశక్తిని పూజ, భజన, లీల, శ్రవణాదులతో మేల్కొలిపి తాను శివుడై సర్వాన్ని శివ స్వరూపంగా భావించి దర్శించడమే నిజమైన జాగరణ.రాత్రంతా జాగరణ చేయడం కోసం కూడా వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచే రుద్రాభిషేకం, బిల్వార్చనలు, అభిషేకం, అఖండ హారతి, సర్వ దర్శనం, సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున కల్యాణోత్సవం, లింగోద్భవ పూజలు కనుల పండువగా నిర్వహించేలా ఆలయ నిర్వహణ ఏర్పాట్లు చేశారు. మల్లికార్జున స్వామి దర్శనార్థం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు ప్రభలతో సత్రశాలకు చేరుకుని వేడుకకు కళ తేనున్నారు.

## : మారేళ్ళలో ఘనంగా
## కామ్రేడ్ చదువుల రామయ్య 33వ వర్ధంతి వేడుకలు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో చదువుల రామయ్య 33వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చదువుల రామయ్య అంటేభూస్వాములు,పెత్తందార్లు గుండెల్లో గుబులు బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే ఉద్యమ కారుడు చదువుల రామయ్య నిరు పెదలకు భూమిని ఇప్పించాలనే దృఢ సంకల్పంతో అనేక పోరాటాలు చేసి వేల ఎకరాలను ప్రజలకు సొంతం చేసిన ఘనత రామయ్యకే దక్కుతుంది అటువంటి మహనీయుడు వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని తన స్వగ్రామమైన మారేళ్లలో శాఖా కార్యదర్శి వీరయ్య అధ్యక్షత న సీపీఐ నాయకులు రామయ్య చిత్రపటంతో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపుగా బయలు దేరి స్తూపం వద్దకు చేరుకొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ చదువుల రామయ్య 33వ వర్ధంతి వేడుకలకు ప్రతి సంవత్సరం జరుపుకోవడం జరుగుతూ ఉందన్నారు. చదువుల రామయ్య నియోజకవర్గ కార్యదర్శి గా పనిచేసే రోజుల్లోనే ఫ్యాక్షన్ ను ఎదురించడమే కాక భూస్వాములను పెత్తందార్లను ఎదుర్కొని పీడిత తాడిత ప్రజల కోసం రేయింబవళ్లు కష్టపడిన వ్యక్తి చదువుల రామయ్య అని కొనియాడారు. కావున ప్రతి సిపిఐ కార్యకర్త చదువుల రామయ్య అడుగుజాడల్లో నడవడం కాక ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు అప్పుడే చదువుల రామయ్యకు నిజమైన నివాళి అర్పించినట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నభిరసూల్, మద్దిలేటి శెట్టి, సుల్తాన్, రాజా సాహెబ్,జిల్లా సమితి సభ్యులు ఎన్. కృష్ణయ్య,పత్తికొండ రామంజి,చదువుల కాసి, ఉమామహేశ్వర్లు,బొందిమాడుగుల బాషా, నరసింహులు, లాలప్ప, రంగుడు,సూరారెడ్డి, మద్దిలేటి, మాపీరా, నాగేష్,చిన్న గిడ్డయ్య,నాగేంద్ర, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి ఆర్ఎస్ పెండేకల్లులో శివరాత్రి వేడుకలు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్లు లో వెలసిన శ్రీ కామాక్షమ్మ, సమేత నాగమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 26 నుండి, 27 వరకు శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుచున్నట్లు గ్రామ పెద్దలు సోమవారము విలేకరులకు తెలిపారు. 26న మహాశివరాత్రి సందర్భంగా బుధవారము ఉదయం ఆరు గంటల నుండి గణపతి పూజ, అమ్మవార్లకు అభిషేకం ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించబడుతుందన్నారు. అదేవిధంగా సాయంత్రం ఆరున్నర గంటల నుండి లోక సంరక్షణ కోసం గణపతి హెూమము, నవగ్రహ క్షుద్ర హెూమము చేయడం జరుగుతుందన్నారు. 27న గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు లోక కళ్యాణర్థం శివ పార్వతుల కళ్యాణం జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందాలని గ్రామ పెద్దలు కోరారు.

## రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిని కోల్పోయాం..
## సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



ఉమ్మడి, అనంతరం జిల్లా బ్యూరో"నరేంద్ర "(శుభోదయం న్యూస్):- సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని , ఫిబ్రవరి 24.రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి కామ్రేడ్ సుబ్బిరెడ్డి ని కోల్పోయామన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ తెలిపారు.సిపిఎం పార్టీ నాయకులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆయన స్వగ్రామం వరిగిరెడ్డి పల్లిల్లో ఆయన మృతదేహన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కామ్రేడ్ సుబ్బిరెడ్డి సుదీర్ఘ కాలంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు కొనసాగించారన్నారుకరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన రైతులు పరిహారం కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతుల పక్షాన రాజీలేని పోరాటాలు చేసాడని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్, సీపీఐ పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## : గోవుకు దహన సంస్కారాలు నిర్వహించిన
## మునిసిపల్ సిబ్బంది మరియు హిందూ ధార్మిక సంస్థలు



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్):-ఈరోజు అనారోగ్యం కారణంగా ఒక గోవు చనిపోతే గుర్తుతెలియని వ్యక్తులు కుటాగుళ్ళ గ్రామం " ఆర్టీవో"కార్యాలయం సమీపంలో పడేసి వెళ్లిపోవడం జరిగింది. అటుగా వెళుతున్న కొద్దిమంది ఈ సమాచారం హిందూ ధార్మిక సంస్థలకు తెలియజేయడం జరిగింది .ఈ విషయం కదిరి మునిసిపల్ కమిషనర్ కి తెలిపిన వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించారు.సహకరించిన మునిసిపల్ కమిషనర్ కి , మునిసిపల్ సిబ్బందికి హిందూ ధార్మిక సంస్థల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

## అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి
## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు అనుబంధ సంస్థలు..



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలంలోని ఇల్లు లేని పేద ప్రజలకు మరియు అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తలుపుల మండల కేంద్రంలో స్థానిక కూరగాయల మార్కెట్ దగ్గర పెద్ద ఎత్తున ప్రజలతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు అనుబంధ సంస్థ వ్యవసాయ కార్మిక సంఘం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రజలతో అర్జీలు సేకరిస్తున్నారు. సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య ,జిల్లా కౌన్సిల్ సభ్యులు హస్సన్, వెంకటనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెల్లు ఇస్తామని ఆరోజు హామీ ఇచ్చారని నేటికీ ఇంతవరకు ఆమె నెరవేర్చలేని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సత్యసాయి జిల్లా మార్చి 3 తేదిన ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## 60 వేల రూపాయలు విలువచేసే ట్రై సైకిల్ అందజేత



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ (శుభోదయం న్యూస్) : పెద చెర్లోపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన పోలియో బాధితుడు కే. బ్రహ్మయ్య కు విజయవాడ పట్టణానికి చెందిన రైల్వే డ్రైవర్ చందోలు వెంకట కోటేశ్వరరావు వారి సోదరి శనగపల్లి వెంకట సుజాత జ్ఞాపకార్థం అదే గ్రామానికి చెందిన రైల్వే డిపార్ట్మెంట్ చంద్రయ్య ప్రోత్సాహం మేరకు 60 వేల రూపాయలు విలువచేసే బ్యాటరీ సైకిల్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో చంద్రయ్య కరోనా టైం లో ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేసి యున్నారు. నేరేడుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సంజీవి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ ట్రై సైకిల్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేష రావు, గ్రామ సర్పంచ్ మల్లికార్జున, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చాగమ రెడ్డి మల్లికార్జున, గ్రామస్తులు త్యాగం రెడ్డి మాలకొండ, నరాల వెంకటరెడ్డి,కోటిరెడ్డి, గుండా బత్తిన చైతన్య చర్చలు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థి సాధు శ్రీను 17 కుర్చీలు అందజేత



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : పీసి పల్లి మండలం నేరేడుపల్లి ఉన్నత పాఠశాల కు అదే గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థి కనిగిరి ఆర్టీసీ డిపో కి చెందిన మెకానిక్ సాధు శ్రీనివాసరావు 15 కుర్చీలు పాఠశాలకు,2 కుర్చీలు మండల విద్యాశాఖకు ఎంఈఓ శ్రీనివాసుల చేతులు మీదుగా అంద చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ చేయూతనివ్వడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గున్నారు.

## ఎర్రగుంట్ల గాలెయ్య పెద్దకర్మలో
## పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర



గుత్తా మూర్తయ్య (త్రిపురాంతకం మండలం) (శుభోదయం న్యూస్) : అర్ధవీడు మండలం మాగుటూరు గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రగుంట్ల గాలెయ్య అనారోగ్య సమస్యలతో ఇటీవల కాలంలో మరణించాడు. ఈ సందర్భంగా సోమవారం పెద్దకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ఫోటోకి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్నే రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిని కోల్పోవడం చాలా బాధకరమైన విషయమని తన ఆత్మకు శాంతి చేకూర్చాలని కొనియాడాడు. తనతోపాటు వచ్చిన వారందరి ఎర్రగుంట్ల గాలెయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు షేక్ జిలాని వడ్లమూడి లింగయ్య ఊట్ల సీతయ్య తెలుగుదేశం సీనియర్ నాయకుడు గుత్తా మూర్తయ్య పుచ్చకాయల చౌదరి మల్లెల నారాయణ మాగులూరి నారాయణ రవణారెడ్డి కొల్లిపాటి వెంకటేశ్వర్లు కూచిపూడి కోటయ్య అడుచుపల్లి రామచంద్రయ్య నెమలపూరి సురేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం పై అవగాహన మనల్ని
## ఎన్నో జబ్బుల నుండి దూరం చేస్తుంది : డాక్టర్ కొల్లా నాగేశ్వర రావు



ఒంగోలు, శుభోదయం న్యూస్ : ఆహారం పై అవగాహన మనల్ని ఎన్నో జబ్బుల నుండి దూరం చేస్తుంది' అని డాక్టర్ కొల్లా నాగేశ్వర రావు స్థానిక సుజాత నగర్ అజంత ఎన్క్లేవ్ నందు జరిగిన సమావేశం లో మాట్లాడారు.ఆహారం - ఆరోగ్యం - అవగాహన అను అంశంపై స్థానిక సుజాత నగర్ 11వ లైన్ అజంతా ఎంక్లేవ్ నందు సమావేశం జరిగింది.డాక్టర్ కొల్లా నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆరోగ్యం మనం తీసుకునే ఆహార జాగ్రత్తలపై ఆధారపడి ఉంటుంది.ఆహారం పట్ల అవగాహన మనల్ని ఎన్నో జబ్బులనుండి దూరంచేసి



ఎంతో డబ్బు వృధా కాకుండా చేస్తుంది.గుండెపోటు లక్షణాలు, జీవన శైలి మార్పులు,శారీరక శ్రమ వంటి అంశాలపై అవగాహన కల్గించారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి చిగురుపాటి చిన్నాజీ మాట్లాడుతూ జెవివి మీట్ ద ఎక్సపర్ట్ పేరుతో ఒంగోలులో వివిధ అపార్ట్మెంట్లలో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలవారు జనవిజ్ఞాన వేదిక సభ్యత్వం 94913 17105 లో సంప్రదించి పొంద వచ్చు అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో అపార్ట్మెంట్ లో నివసిస్తున్న దాదాపు 40 మంది హాజరయ్యారు.అజంత ఎంక్లెవ్ కమిటీ అధ్యక్షులు ఏనుగంటి రంగారావు అధ్యక్షత వహించగా కార్యదర్శులు శ్రీ ఏస్ పూర్ణచంద్రరావు మరియు సీ హెచ్ శ్రీనివాసరావు సహకరించారు.

## సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డికి
## అభినందనలు తెలిపిన తిరుమలశెట్టి సురేంద్ర కుమార్



(శుభోదయం న్యూస్) మంగళగిరి: ది 24-02-25 సోమవారం మంగళగిరి బైపాస్ రోడ్డు నందు గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి కి పుష్పగుచ్చం తో అభినందనలు తెలిపిన నూతనంగా నియమితులైన మంగళగిరి నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు తిరుమల శెట్టి సురేంద్ర కుమార్..ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడేకోరు రమేష్ బాబు, కట్టెపోగు సిసింద్రీ, కోసూరు కోటేశ్వరరావు, దానబోయిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు
## సైబర్ నేరాలపై రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఎస్సై వి మహేష్.



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్ల పెద్దదోర్నాల మండలం, సైబర్ నేరాలపై రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వి మహేష్ అన్నారు. మండల పరిధిలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై రోడ్డు ప్రమాదాలపై సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మహిళపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి మహేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్లో ఎవరైనా బ్యాంకాక్ ఖతాల వివరాలు ఓటిపి అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదన్నారు. వచ్చే వెబ్సైట్లను ఓపెన్ చేయవద్దని దీంతో సైబర్ నేరాలను మన ఫోన్లో కంప్యూటర్లు యాక్ట్ చేసి డేటా మొత్తం సేకరిస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రమాద పరిస్థితిలో దొంగలు అనుమానితులు ఆకస్మిక దాడి చేసినప్పుడు డయల్ 100 కు సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు 10 నిమిషాల్లో అక్కడికి చేరుకొని సహాయం అందిస్తారని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధన గురించి అవగాహన కలిగి ఉండాలని రహదారి నియా మాలు పాటించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణారెడ్డి రైటర్ మోహన్ కానిస్టేబుల్ శ్రీను మోహన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూండ్ల వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో
## పాల్గొన్న దారపనేని, నూతంగి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్) : ప్రముఖ వ్యాపారవేత్త డైరీ వాల్స్ ఐస్ క్రీమ్స్ అధినేత కూండ్ల రామకృష్ణ, శ్రీమతి శ్యామల దంపతులు విజయవాడలోని ప్రగతి నగర్ లో నూతన గృహప్రవేశం లోకి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా కూండ్ల రామకృష్ణ, శ్రీమతి శ్యామల దంపతులు, కుమారుడు కూండ్ల రవీంద్రబాబు, ధనలక్ష్మి దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని కూండ్ల వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకటనారాయణ, నరసింహారావు, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, దారపనేని కృష్ణ, విజయవాడ 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పొనుగుబాటి వెంకటసుబ్బయ్య, మేడసాని వెంకటేశ్వర్లు, కోయ మహేంద్ర, పోకా గోపాల్, పోక వారి బంధుమిత్రులు, కల్లూరి వారి బంధుమిత్రులు, కూండ్ల వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## స్వర్గీయ చెంచు కుమారికి ఏపీయుడబ్ల్యూజే నివాళి



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం నియోజక వర్గ ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు కాకర్ల నరసింహ మూర్తి సతీమణి స్వర్గీయ చెంచు కుమారి సోమవారం వేకువ జామున అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా పిడికిటివానిపల్లె గ్రామంలోని వారి నివాసానికి చేరుకుని ఆమె మృత దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళుర్పించిన వారిలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా యూనియన్ నాయకులు ఎస్ కె నూరుద్దీన్, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ, యూనియన్ సీనియర్ నాయకులు మూల అల్లూరి రెడ్డి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎస్ కె భాష, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి,మాజీ ఉపాధ్యక్షులు ఎస్ కె మహబూబ్ సుభాని, యూనియన్ జిల్లా కోశాధికారి డి.బాబి తదితరులు వున్నారు.

## నాటు సారాయి స్థావరాలపై దాడులు



ఏలూరు, శుభోదయం న్యూస్ : డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీఈఓ ), ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల టి.నర్సాపురం మండలం తెడ్లం గ్రామంలో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా నామవరం గ్రామములో కటారి యేసుకు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్ లో నిల్వ ఉంచిన (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , అచటనే (5) లీటర్లు నాటు సారాయిను స్వాధీన పరచుకొని , అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

## సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డికి
## అభినందనలు తెలిపిన తిరుమలశెట్టి సురేంద్ర కుమార్



మంగళగిరి, (శుభోదయం న్యూస్): ది 24-02-25 సోమవారం మంగళగిరి బైపాస్ రోడ్డు నందు గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి కి పుష్పగుచ్చం తో అభినందనలు తెలిపిన నూతనంగా నియమితులైన మంగళగిరి నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు తిరుమల శెట్టి సురేంద్ర కుమార్..ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడేకోరు రమేష్ బాబు, కట్టెపోగు సిసింద్రీ, దానబోయిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సిబ్బంది పిడిగుద్దులతో మంచం పట్టిన గిరిజనుడు.



ములుగు జిల్లా ప్రతినిధి( శుభోదయం న్యూస్): అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి కోరం సమ్మయ్య ని మూకుమ్మడిగా దాడి చేసి బలంగా పిడిగుద్దులు గుద్దడంతో ఎముకలు విరిగి లేవలేక మంచాన పడ్డాడు. ములుగు జిల్లాలోని వెంకటాపురం (నూగూరు ) మండలం లోపల ఎదిర గ్రామపంచాయతీ పరిధిలోని ఏకన్న గూడెం గ్రామంలో దగ్గర అటవీ ప్రాంతంలో కోరం సమ్మయ్యను పట్టుకున్న చర్ల అటవీ శాఖ సిబ్బంది. విషయానికెళితే ములుగు జిల్లా వెంకటాపురం ఆటవిశాఖ ఏకన్నగూడెం పొలిమేరలో దేవర గుడి ఉండటం వలన అక్కడి ప్రజలు అప్పుడప్పుడు దేవర గుడి దగ్గరికి వెళ్లి మొక్కుకొవటం గిరిజనుల ఆనవాయితీ. ఆ గుడి వెంకటాపురం అటవీశాఖ పరిధిలోనే ఉంది అటుగా వెళ్లిన సమ్మయ్య ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల అటవీశాఖ ఎదిరగుట్టల కింది వైపునున్న వెంకటాపురం అటవీశాఖకు ఆనుకొని ఉంది. కోరం సమ్మయ్య చెప్పిన వివరాల ప్రకారం చర్ల అటవీ శాఖ సిబ్బంది కి సంబంధం లేకున్నా కోరం సమ్మయ్యను తీసుకెళ్లి రెక్కలు వెనక్కు విరిసి కట్టి లుంగీని తీసి ముఖానికి ముసుగు వేసి బలంగా పిడుగులు గుద్దటం మొదలుపెట్టారు దెబ్బలు భరించలేక మీకు దండం పెడతాను అని కాళ్ళ మీద పడ్డాడు అయినా వదలకుండా పక్క టెముకలు విరిగే దాకా కొట్టారు దెబ్బలకు తాళలేక సొ మ్మసిల్లటంతో వదిలిపెట్టి వెళ్ళిపోయిన చర్ల అటవీ శాఖ సిబ్బంది. ఈ దుశ్చర్య ఆదివాసి సంఘాలకు చేరడంతో నాయకులంతా కోరం సమ్మయ్య ఇంటికి చేరుకొని ఆయన దీన స్థితిని చూసి ఆవేదనకు గురి అయ్యారు. ఒకింత బాధని దిగమింగుకొని నాయకులు మాట్లాడుతూ ఒకవేళ సమ్మయ్య తప్పు చేసి ఉంటే శిక్షించటానికి చట్టాలు న్యాయస్థానాలు ఉన్నాయని, అధికారులు కొట్టడానికి ఎవరు అధికారం ఇచ్చారని, చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారు అని ప్రశ్నించారు. సమ్మయ్య ఏమి తప్పు చేశాడో చెప్పాలని, మానవ మృగాల వలె హింసించి కొట్టారని ఈ విషయాన్ని మానవ హక్కుల కమిషన్కు, ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని కొర్స నరసింహమూర్తి, ఉయిక శంకర్ మరియు పూణెం సాయి ఆదివాసీ నాయకులు తెలిపారు. సమ్మయ్య కుటుంబం దయనీయ స్థితిలో ఉందని నష్టపరిహారంగా రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవీస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షుడు కుంజ మహేష్ మరియు వాసం నారాయణ సమ్మయ్యను పరామర్శించారు.

# మృతుడి కుటుంబానికి భరోసాగా నిలబడిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్..



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పాయం శీను ఆయన కుటుంబ పరిస్థితి చూసి ఆ పేదరికాన్ని గమనించి పాయం శీను దశ దిన కర్మలకు శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె అందించడం జరిగింది..మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పేదలు కష్టమంటే ఆదుకునే మనసున్న మనిషి ఏడునూతుల ఈశ్వర్ చంద్ శర్మ వారు మా పరిస్థితిని తెలుసుకొని ఈ సహాయాన్ని అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం..అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోటి, మురళి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# దశదినకర్మలకు హాజరై బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):తాడ్వాయి మండలం కోడిశాల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఈరోజు వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై లక్ష్మయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి-జగదీష్ ఈ కార్యక్రమం లో తాడ్వాయి మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, పూర్రి స్వరూప,గ్రామ కమిటీ అధ్యక్షులు సతీష్, సారయ్య,తదితరులు పాలుగొన్నారు

# బాలలకు జీవన నైపుణ్యాలు నేర్పాలిలి

## ...కే యూ సి పాలక మండలి సభ్యురాలు అనిత రెడ్డి...



సంగెం :(శుభోదయం న్యూస్ ):పిల్లలకు జీవన నైపుణ్యాలు నేర్పడము అందరి బాధ్యత అని వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ కె అనితారెడ్డి అన్నారు సోమవారం సంగెం మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ అధ్యక్షతన అన్నమనేని మేఘంస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు అనితారెడ్డి హాజరై, మాట్లాడుతూ పిల్లలకు హక్కుల పట్ల అవగాహన



కలిగించాలని అదేవిధంగా పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి వారికి జీవన నైపుణ్యాలను నేర్పాలని సూచించారు. ముఖ్యంగా ప్రపంచ హెల్త్ ఆర్గనైజేషన్ ఇచ్చిన 10 జీవన నైపుణ్యాలు పిల్లల చదువుతోపాటు వారి ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఎవరైనా పిల్లల హక్కులకు భంగం కలిగించినట్టయితే వారి పైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే కాకుండా పిల్లలు బాల్యన్ని వాళ్ళ పట్ల బాలల అక్రమ రవాణా పట్ల బాలలపై జరుగుతున్న లైంగిక దాడుల పట్ల ఏ విధంగా వాటిని గుర్తించాలని కొన్ని మెలకువలను నేర్పించారు. ఏదైనా సమస్య ఎదురైతే 1098 గాని 1930 గాని 100 పోలీస్ గాని సమాచారం ఇవ్వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ ఫిలిప్ రాజు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీకాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హనుమకొండ సభ్యులు సిరి, ఎన్జీవో అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్, ఆంటిమెంట్ ట్రాఫిక్ యూనిట్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు రాజన్న, వెంకటేశ్వరరావు, స్వప్నకుమారి, రతన్ సింగ్ తదితరులతో పాటు సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### దాతల సహకారంతో

# శ్రీ విద్యాధరి క్షేత్ర అభివృద్ధి మరింత వేగవంతం

## క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి



వర్గల్, మండల రిపోర్టర్ – విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ఉన్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. క్షేత్రం వద్ద శ్రీ వసంత పంచమి మహోత్సవ వేడుకల విజయవంతం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కంచి పీఠం నేతృత్వంలో వర్గల్ క్షేత్రాన్ని గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం కాగా, ఇందుకు అన్ని వర్గాల సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రశాంత, ఆహ్లాద వాతావరణం నెలకొన్న శంభుగిరి కొండలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు కొలువైందని, ప్రతినిత్యం వేలాదిమంది భక్తులతో ఆలలారుతోందని అన్నారు. మూడు దశాబ్దాలుగా ఆలయ సముదాయంలో నిర్వహిస్తున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పండగ వాతావరణం నెలకొంటుండగా, క్షేత్రం వద్ద నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలు, శ్రీ వసంత పంచమి, శ్రీ శని త్రయోదశి మహోత్సవ%శీ%, మూల నక్షత్ర వేడుకలు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రం, శ్రీ సుబ్రహ్మణ్య ఆలయం, శ్రీ చంద్రమౌళీశ్వర క్షేత్రం వద్ద వైభవోపేతంగా వేడుకలను కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్ర నిర్మాణానికి వాసు గ్రూప్స్ చైర్మన్ బెజుగం శ్రీనివాస్ గుప్త సంపూర్ణ సహకారం అందించగా, అలాగే శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి నాగాభరణం అందించగా, నూతనంగా నిర్మించ తలపెట్టిన అన్న ప్రసాద వితరణ సంస్థ ఏర్పాటుకు విరాళం అందించినట్లు సిద్ధాంతి చంద్రశేఖర శర్మ వివరించారు.

# గజ్వేల్ నియోజకవర్గానికి 5 కోట్లు మంజూరు

## డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు మంజూరీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తునికి కాల్సాలో సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నిధులను వివిధ గ్రామాలలోని సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. కాగా నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా, ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు. అయితే స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ నియోజకవర్గాన్ని, ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోతుండడం దురదృష్టకరమని నిలదీశారు. ముఖ్యంగా ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందని అన్నారు. గజ్వేల్ లోని పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని, మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు రావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, యూత్ అధ్యక్షులు పంజాల సాయి కిరణ్ గౌడ్, నాయకులు విద్యాకుమార్, శ్రీరాం నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఓంకార్, నందు, కొండగళ్ల గణేష్, భరత్ గౌడ్, బాబా, రామ్ రెడ్డి, బొడ్డు వెంకటేష్, గణేష్, రాజశేఖర్ రెడ్డి, మహేందర్ గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచగిరిలో మహాశివరాత్రి ఉత్సవాలు భక్తులకు ఏర్పాట్లు పూర్తి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నాచారం గుట్ట లో సోమవారం 24-02 -2025 నుండి 27-02-2025 గురువారం వరకు మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవాలకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం శివాలయం అర్చకులు శ్రీ త్రిగుల్లా విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, అఖండ దీపారాధన, రుద్ర నవగ్రహ అవనము, నాగావళి దళ పూజ తదుపరి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో అర్చకులు హరిప్రసాద్ శర్మ ,రమేష్ శర్మ, గోపాల కృష్ణ శర్మ, శివాలయం నిర్మాణ దాతలు శ్రీ కృష్ణారావు దంపతులు దేవస్థాన సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసినారు

# మహాశివరాత్రి పర్వదినాన రామగుండం నగరపాలక సిబ్బంది వేములవాడలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ

## పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు





రామగుండం మండలం రిపోర్టర్-తిరు, (శుభోదయం న్యూస్) మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వేములవాడ దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయనున్న దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణలో పాలు పంచుకోవడానికి జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సోమవారం తరలివెళ్లారు. పారిశుద్ధ్య పర్యవేక్షకుడు జి. శ్రీనివాస్ రెడ్డి, 25 మంది సిబ్బందితో పాటు ఒక ట్రాక్టర్ కూడా బయలు దేరి వెళ్ళింది. ఈ నెల 28 వ తేదీ వరకు వేముల వాడ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో పారిశుద్ధ్య విధులు నిర్వహించనున్నారు.

# మిర్చి రైతులు పక్షాన గొంతు ఎత్తిన బీఎస్పీ.





ములుగు జిల్లా ప్రతినిధి ( శుభోదయం న్యూస్): మిర్చి రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే గద్దలా తన్నుకు పోతున్న దళారుల మోసాన్ని అరికట్టడానికి రైతుల గోడు విని గిట్టుబాటు ధర కై ముందడుగు వేసిన బి.ఎస్.పి. ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు ) మండలం మొత్తం మీద చిన్న సన్నకారు రైతులకు మిర్చి మద్దతు ధర ఇప్పించాలని రైతులను మోసం చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారి డిటి కి, వ్యవసాయ శాఖ ఏవో కి ఫిర్యాదు అందజేసిన బీఎస్పీ మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి. గణేష్ చారి మాట్లాడుతూ మండలంలో మిర్చి రైతులకు పంటకు సరైన గిట్టుబాటు ధరలభించక రైతులు అధిక మొత్తంలో నష్టపోతున్నారు. పెట్టుబడి పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు వేరే ప్రాంతం నుండి వచ్చి, వ్యాపారస్తులు రైతుకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చాక తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతు కష్టాన్ని దోచుకుంటున్నారు. మిర్చి కొనుగోలు చేసే వ్యాపారస్తులకు ప్రభుత్వము నుండి పొందిన లైసెన్సులు ఉండవు, గవర్నమెంట్ వేసిన సీలు ఉండదు, ప్రభుత్వానికి చెల్లించవలసిన రుసుము ఉండదు. చతీస్గడ్ రాష్ట్రం నుండి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వచ్చి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతూ మిర్చి వ్యాపార దందా కొనసాగిస్తున్నారు అని సొల్లేటి గణేష్ చారి అధికారులకు వివరించాడు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను మోసం చేస్తున్న వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల యాన్యువల్ స్పోర్ట్స్ డే



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) గోదావరిఖనిలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ప్రీ ప్రైమరీ యాన్యువల్ స్పోర్ట్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతోకోలాహలంగా స్పోర్ట్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆటల పోటీలనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ఇలాంటి చక్కటి ఆటల పోటీలు వారి భౌతిక ఎదుగుదలను పెంపొందించేలా కృషి చేస్తాయని, కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా చదువుతోపాటుగా, సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి ఆటలు అవసరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ పిఈటి రాజేందర్ గారు పాల్గొని, విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను తానే స్వయంగా నిర్వహించారు. అనంతరం వారుమాట్లాడుతూ, విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి, శారీరక దృఢత్వానికి, ఆటలు అనేవి ప్రత్యక్ష సాధనాలనికొనియాడారు. తదనంతరం విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు గార్లు మరియు పాఠశాల డీన్ శ్యాంసుందర్, సి బ్యాచ్ ఇంచార్జ్ కిరణ్ మరియు ఇన్చార్జులు స్రవంతి, తస్లీమ్, వీరితోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సద్గురు సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)అంతర్గాం మండలం లంబాడి తండా లో సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులతో కలిసి సేవాలాల్ మహారాజ్ కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మనాలి



ఠాకూర్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా సమస్త ప్రజలకు ఆదర్శంగా నిలిచిన మహానుభావుడు.ఆయన బోధనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. సేవా మార్గంలో అందరూ నడవాలని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పట్టబద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమయి నే గెలిపించాలి

### గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కోర్టు సముదాయంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమయి విచ్చేసిన సందర్భంగా బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో అడ్వకేట్స్ అందర్నీ మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తూ నన్ను గెలిపించాలని అలాగే తన సాలరీ నుంచి వచ్చే 2,50,000 ఆరు సంవత్సరాల వరకు ప్రతి మండల కేంద్రంలోని ఒక హై స్కూల్ సెలెక్ట్ చేసి ఇస్తానని చెప్పారు అలాగే ఎస్ఆర్ ట్రస్సు ద్వారా గత 20 సంవత్సరాలు నుండి వివిధ రకాల సేవాకార్యక్రమాలు కూడా అంజిరెడ్డి చేస్తున్నారు అందరికీ నోటరీ ఇచ్చే విధంగాకూడా ప్రయత్నం చేస్తానని చెప్పారు ఈ సందర్భంగా అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ లీగల్ సెల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బల్మూరి అమరేందర్ రావు, బిజెపి పెద్దపల్లి పార్లమెంటు బీజేపీ




లీగల్ సెల్ సీతకారి చంద్రశేఖర్, పెద్దపల్లి బిజెపి లీగల్ సెల్ సిరిగ సంజయ్ కుమార్, మరియు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చానాయకురాలు సోమారపు లావణ్య, అలాగే ఎక్స్ కాంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బల్మూరి వనిత, ఎక్స్ కాంటెస్ట్ అభ్యర్థి కందుల సంధ్యారాణి, సోమరపు అరుణ్ కుమార్ కుమార్, అలాగే అరె మధు, కడారి సురేష్, రాగం శ్రీధర్, గుడి కందుల భూమయ్య, సతీష్ రెడ్డి, మహిళా న్యాయవాదులు ప్రవళిక, సభ, ప్రసన్న, అంజలి, పాల్గొన్నారు. చాలామంది న్యాయవాదులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 18 నుండి 60 సంవత్సరాలలోపు పేద మహిళలందరినీ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరాలా ప్రోత్సహించాలి

### పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) పద్దెనిమిది నుండి ఆరవై సంవత్సరాల లోపు ఉన్న పేద మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లోని మహిళా స్వశక్తి భవన్ లో సోమవారం నిర్వహించిన రామగుండం పట్టణ మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్వశక్తి మహిళలు ఆర్థికంగా బలోపేతం




అయ్యేందుకు స్త్రీ నిధి . ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా స్వశక్తి పథకం ద్వారా ఎక్కువ మంది స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ లక్ష్య%శీ% పెంచిన నేపథ్యంలో అర్హత ఉన్న స్వశక్తి మహిళలు రుణం పొంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వశక్తి సంఘాల్లో , వార్డు సమాఖ్యల్లో నిర్ణీత కాల వ్యవధిలో నాయకత్వ మార్పిడి జరగాలని అన్నారు. బ్యాంకర్ల సహకారంతో వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి రుణాల పంపిణీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందన పై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది నమోదు చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ , స్త్రీ నిధి మేనేజర్ రాజారావు , మెప్మా టి ఎం సి మౌనిక , రామగుండం పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్ , కమ్యూనిటి ఆర్గానైజర్లు ఊర్మిళ , వార్డు సమాఖ్య ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పటేల్ గూడలో బిజెపి జోరుగా నిర్వహిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)పటాన్చెరువు నియోజవర్గం అమీన్పూర్ మండలలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం పటేల్ గూడా గ్రామ పరిధిలో శ్రీ ఆక్సిస్సోమ్ కాలనీలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డికి ఓటు వేయాలని సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ ప్రభావి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పట్టభద్రుల ఇంటి ఇంటికి వెళ్లి ఓటు వేయాలని కోరారు. అలాగే అమీన్పూర్ మండలంలో చాలా భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్న అమీన్పూర్



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ వారి మండల కార్యవర్గాన్ని అభినందించారు. మరియు గత 20 రోజుల నుండి ఈ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను కలుస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి గారికి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటు ఒకటి అని అంక వేయాలని కోరుతూ ప్రతి కాలనీ తిరిగి ప్రచారం నిర్వహించిన పచ్చీస్ ప్రభారీల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల27వ తారీకు రోజు ఉదయాన్నే పట్టభద్రులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగుల అంజి రెడ్డి,మహిళా నాయకురాలు అనూష,భారతీయ జనతా పార్టీ నాయకులుచీమలదారి శ్రీహరి,సముద్రాల రాకేష్, నల్లగోని రాజ్ కుమార్ గౌడ్,నిమ్మల శ్రీధర్ రెడ్డి, రాజేందర్ గౌడ్,యాక్సిస్ ఓమ్స్ కాలనీ అశోక్,ముత్యాల వెంకటేష్,బూతు అధ్యక్షులు రామకిషన్, రఘు,రంజిత్,తిరుపతి రెడ్డి,పచ్చీస్ ప్రభారీలు, పట్టభద్రుల ఓటర్స్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా దుద్దిల్ల శీను బాబు జన్మదిన వేడుకలు గంగానగర్ రామగుండం ఏరియా లారీ లైన్ యాజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) స్థానిక గంగానగర్ సోమవారం రోజున రామగుండం ఏరియా లారీ లైన్ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దుద్దిల్ల శీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాసంఘం అధ్యక్షులు కుందూరి శ్రీనివాస్ రెడ్డి వారి చేతుల మీదుగా శీను బాబు జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసి దుద్దిల్ల శ్రీను బాబు కి జన్మదినశుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమానికి లారీ యజమానులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని కర్రీ తరుణ్ కుమార్ నిర్వహించి అందరికీ స్వీట్స్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేకల రవి గుండవైన వెంకటేష్, కరీం, ఎడ్ల మహేందర్, మేకల కుమార్, గుండవైన సురేష్ తానిరమేష్, రాజేశం,పొన్నం విద్యాసాగర్ గౌడ్ ప్రసాద్ సయ్యద్ కబీర్.

## కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ గ్రౌండ్ లో పట్టభద్రుల సంకల్ప సభ కార్యక్రమం

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి స్వాగతం పలికిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) తేదీ 24.02.2024 సోమవారం రోజున ఉమ్మడి మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూటుకూరి గారిని గెలుపే లక్ష్యంగా నేడు కరీంనగర్ లో నిర్వహించబడే పట్టభద్రుల సంకల్ప సభకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి స్వాగతం పలికిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం.ఈనెల 27న జరగనున్న కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి 1 నెంబర్ చేతు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రులు, ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీలు ,అన్ని విభాగాల నాయకులు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి వూట్కూరి

### ప్రచారంలో పాల్గొన్న సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరిసమావేశంలో పాల్గొన్న ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు మండల:పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం చేస్తున్న ఈ సందర్భంగా వారు జిల్లా న్యాయస్థానంలో, ప్రైవేట్ పాఠశాలల్లో మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి వూట్కూరి కి ప్రతి పట్టబద్రుస్నీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మక్తల్ నియోజకవర్గ ఆత్మకూర్ మండల ముఖ్యనాయకులు రహమతుల్లా, ఆర్ పరమేష్, తులసి రాజ్ యాదవ్, నల్గొండ శ్రీను, మరియు సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి విలేఖరి నరసింహారావు ను పరామర్శించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

యర్రగొండపాలెం:-యర్రగొండపాలెం పట్టణంలోని ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న కాకర్ల నరసింహారావు భార్య అకాల మరణం కారణంగా పుల్లలచెరువు మండలంలోని పిడికిటివారి పల్లె గ్రామంలో వారి గృహాన్ని సందర్శించి భౌతిక కాయానికి, పూలదండలతో వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆమె భర్త మరియు సీనియర్ పాత్రికేయులు నరసింహారావుతో మాట్లాడి జరిగిన విషయాలు తెలుసుకొని వారికి ప్రెస్ క్లబ్ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని తగిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ప్రెస్ క్లబ్ మీకు అన్ని రకాలుగా సపోర్ట్ గా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు పార్థసారథి, కొండల్, షేక్ షరీఫ్, వరగాని ప్రకాష్, సయ్యద్ సాబీర్ హుస్సేన్ (సర్దార్ ), వెంకట నాయుడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకర్ల కోటయ్య, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ షేక్ రియాజ్, గౌరవ సలహాదారులు కృపాదానం, ప్రెస్ క్లబ్ సభ్యులు లాలు, సిద్దేల నాసరయ్య, సుభాష్, ప్రెస్ క్లబ్ మీడియా ఇన్చార్జి ఉప్పలపాటి రమేష్ లు పాల్గొన్నారు.

## చోరీ చేసిన నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

చేవెళ్ల నియోజకవర్గం):మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటీ లోని వీజిఐటి కాలేజ్ మరియు కేజీ రెడ్డి కాలేజీ లాకర్లను పగలగొట్టి చోరీ చేసిన నిందితుడు బత్తుల ప్రభాకర్ ను పోలీసులు ఈనెల 22న అరెస్టు చేశారు. అతడు చోరి చేసిన నగదు మొత్తం రూ. 15.24 లక్షలు మరియు రూ. 7.80 లక్షలు కాగా పోలీసులు కస్టడీలో ఉండి క్రైమ్ రీకన్స్ట్రక్షన్ కు సంబంధించిన విచారణలు చేయబడ్డాయి. విచారణ పూర్తయిన తర్వాత నిందితుడిని చర్లపల్లి కేంద్ర జైలుకు తరలించడం జరిగింది.

## పాక్‌తో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా భారత వ్యతిరేక నినాదాలు..



బుల్డోజర్‌తో స్క్రాప్ షాప్ ధ్వంసం %దీబశ్రీశ్రీసశీఓవతీ-చూషఱశీఅ% ఎ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్ సందర్భంగా ఇద్దరు వ్యక్తులు భారత వ్యతిరేక నినాదాలు చేశారు. దీంతో బుల్డోజర్ చర్యలు చేపట్టారు. వారి స్క్రాప్ షాప్‌ను నేలమట్టం చేశారు. జర్‌తో స్క్రాప్ షాప్ ధ్వంసంముంబై: ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్ సందర్భంగా ఇద్దరు వ్యక్తులు భారత వ్యతిరేక నినాదాలు చేశారు. రోహిత్ శర్మ వికెట్ పడగొట్టిన తర్వాత మహారాష్ట్రలోని మాల్వాన్‌లో స్క్రాప్ షాప్ యజమాని 'పాకిస్థాన్ జిందాబాద్' అని నినాదాలు చేశాడు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలకు ఇది దారి తీసింది.స్థానికులు వారిద్దరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటనకు నిరసనగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.కాగా, మాల్వాన్ మున్సిపల్ అధికారులు కూడా సోమవారం స్పందించారు. బుల్డోజర్ చర్యలు చేపట్టారు. ఆ స్క్రాప్ షాప్‌ను నేలమట్టం చేశారు. శివసేనకు చెందిన నీలేష్ రాణే ఈ విషయాన్ని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఒక చర్యగా, మేం ఖచ్చితంగా ఈ బయటి వ్యక్తిని జిల్లా నుంచి బహిష్కరిస్తాం. కానీ దానికి ముందు, అతడి స్క్రాప్ వ్యాపారాన్ని వెంటనే నాశనం చేశాం. సత్వర చర్యలు తీసుకున్నందుకు మాల్వాన్ మున్సిపల్ కౌన్సిల్, పోలీస్ అధికారులకు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాం' అని పేర్కొన్నారు. వలస ముస్లిం వ్యక్తికి చెందిన స్క్రాప్ షాప్‌ను బుల్డోజర్‌తో ధ్వంసం చేసిన వీడియో క్లిప్‌ను షేర్ చేశారు.

## జమిలి ఎన్నికలు అప్రజాస్వామికం కాదు!

**లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం అప్రజాస్వామికం కాదని, దీనివల్ల సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి హాని జరగదని కేంద్ర న్యాయ శాఖ తెలిపింది.**

### జేపీసీకి చెప్పిన కేంద్ర న్యాయ శాఖ



న్యూఢిల్లీ : లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం అప్రజాస్వామికం కాదని, దీనివల్ల సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి హాని జరగదని కేంద్ర న్యాయ శాఖ తెలిపింది. 'ఒక దేశం-ఒకేసారి ఎన్నికలు' కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులను సంయుక్త పార్లమెంటరీ సంఘం పరిశీలిస్తున్న సంగతి తెలిసిందే. విశ్వసనీయ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, ఈ సంఘం సభ్యుల ప్రశ్నలకు ఈ మంత్రిత్వ శాఖలోని లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్ స్పందించింది.

## పత్తి. మిర్చి పంటను సీసీఐ కొనుగోలు చేయాలని. ములుగు జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి ఇచ్చిన రైతు సంఘం నాయకులు.

ములుగు :తెలంగాణ రాష్ట్రరైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా. ఆధ్వర్యంలో.ములుగు జిల్లాలోని 2024 25 సంవత్సరంలో పత్తి పంట సుమారు 15000 ఎకరాలలో రైతులు సాగు చేయడం జరిగిందని అధిక వర్షాల వలన పత్తి పంట ఆలస్యం కావడంతోఈ జిల్లాలో పత్తి పంటను ఫిబ్రవరి నెల ఆఖరి వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు తు వారం రోజులుగా సీసీఐ ను. బంద్ చేయడం మూలంగా రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల మీద ఆధారపడి తక్కువ ధరకే అమ్మడం మూలంగా రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారన్నారు. మద్దతుర లేని మూలంగా. ములుగు జిల్లా అధికారులు రైతుల కోసం జోక్యం చేసుకొని సీసీఐని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అదేవిధంగా ములుగు జిల్లాలో మిర్చి పంట సుమారు 25వేల ఎకరాలలో సాగైందన్నారు మిర్చి పంటను ప్రభుత్వం మార్కెడ్ ద్వారా కొనుగోలు చేసి కింటాకు 25 వేల రూపాయల ఇవ్వాలని. రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమరయ్య.
రైతు సంఘం నాయకులు బోడ రమేష్ వట్టం సమ్మయ్య. జేరిపోతుల పైడి కల్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీని ప్రకటించనున్న 'విద్యార్థి బృందం'



ఢాకా : బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేతలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి బృందం నూతన రాజకీయ పార్టీని ప్రకటించనుంది. మరో రెండురోజుల్లో రాజకీయపార్టీ పేరు ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు సోమవారం తెలిపాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా స్టూడెంట్స్ ఎగైనెస్ట్ డిస్క్రిమినేషన్ (ఎస్ఎడి) అధ్యక్షుడు నహిద్ ఇస్లాం నేతృత్వంలో ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా తిరుగుబాటుగా మారింది. ఆందోళనలతో దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనల్లో వెయ్యిమందికి పైగా మరణించారు. దీంతో షేక్ హసీనా గతేడాది ఆగస్టులో భారత్‌కు పారిపోయారు. అనంతరం నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుతీరిన సంగతి తెలిసిందే. నహిద్ ఇస్లాం ఈ ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్నారు. కొత్తగా ఏర్పడనున్న రాజకీయ పార్టీకి కన్వీనర్‌గా నహిద్ ఇస్లాం బాధ్యతలు చేపట్టనున్నట్లు పేరు వెల్లడించేందుకు ఇష్టపడని వర్గాలు తెలిపాయి. నూతన పార్టీకి నాయకత్వం వహించడంపై దృష్టిసారించేందుకు నహిద్ ఇస్లాం తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు పదవికి సైతం రాజీనామా చేయనున్నారని పేర్కొన్నాయి. యువకుల నేతృత్వంలోని పార్టీ దేశ రాజకీయాల్లో గణనీయమార్పులు తీసుకురాగలదని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది చివరినాటికి బంగ్లాదేశ్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ఇటీవల ముహమ్మద్ యూనస్ ప్రకటించారు. అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు ఆసక్తి లేదని ప్రకటించారు.

## ఊబకాయంపై పోరాటం
## మోహన్‌లాల్, శ్రేయా ఘోషల్‌ను మోడీ నామినేట్



న్యూఢిల్లీ : దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుందని.. దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే.. వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. వారిలో ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, గాయకురాలు శ్రేయోఘోషల్ కూడా ఉన్నారు. ఆదివారం జరిగిన మన్‌కీబాత్ 119వ ఎపిసోడ్ కార్యక్రమంలో మోడీ ఊబకాయ సమస్య గురించి ప్రస్తావించారు. 'గత కొన్నేళ్లుగా దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుంది. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరిగిపోతోంది. ఈ సమస్యను అధిగమించాలంటే తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. గత కొన్నేళ్లుగా ఊబకాయం కేసులు రెట్టింపయ్యాయి. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఎనిమిది మందిలో ఒక్కరైనా ఊబకాయ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతినెలా పదిశాతం వంట నూనె వినియోగాన్ని తగ్గించాలి. ఈ చిన్న మార్పు ప్రజారోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. మీ ఆహారపు అలవాట్లు మిమ్మల్ని ఫిట్‌గా ఉంచుతాయి. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు.. ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించేందుకు క్యాంపెయిన్ నిర్వహించాలి' అని ఆయన అన్నారు. కాగా, ఈ క్యాంపెయిన్‌కు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్ము కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా, యువ షూటర్ మను బాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, ప్రముఖ నటులు దినేశ్‌లాల్ యాదవ్, ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, మాధవన్, గాయకురాలు శ్రేయా ఘోషల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, రాజ్యసభ ఎంపి సుధామూర్తి అను ప్రధాని మోడీ నామినేట్ చేశారు. ఈ మేరకు వీరి పేర్లను మోడీ ఎక్స్ పోస్టులో వెల్లడించారు.ం

## " ఫిక్స్ అయిపోండి..
## ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హెూదా రాదు "



అమరావతి : " ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హెూదా రాదు " అని ఎపి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ ప్రతిపక్ష హెూదా అడిగితే ఇచ్చేది కాదని, ప్రజలు ఇస్తేనే వస్తుందని చెప్పారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైసిపి సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. వైసిపి సభ్యులు ప్రతిపక్ష హెూదా కోరుతున్నారనీ, సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పారు. తమ కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హెూదా దక్కేది అని తెలిపారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రావాలని, సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయాలని సూచించారు. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారని అన్నారు. వైసిపి సభ్యులు హుందాగా ప్రవర్తించాలని, సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. " ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హెూదా రాదు. " అని పవన్ స్పష్టం చేశారు. వాళ్లని అవమానపరచాలనో.. తగ్గించాలనో కాదు. ఆ హెూదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయని అన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని వైసిపి సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలని అని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు.

## లింగమూర్తి మరణంతో మేడిగడ్డ కేసులో ట్విస్ట్..
### కేసీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్

హైదరాబాద్: మేడిగడ్డ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు వేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు.. తీర్పు రిజర్వు చేసింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును తర్వాత వెల్లడిస్తామని తెలిపింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఇవాళ (ఫిబ్రవరి24) హైకోర్టు విచారణ జరపింది. విచారణ సందర్భంగా.. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కేసీఆర్, హరీష్ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే.. కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్ ను ఇంప్లీడ్ చేస్తే.. పిటిషన్ మెయింటేనబుల్ అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. కాబట్టి, మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని బెంచ్‌కు విజ్ఞప్తి చేశారు. అయితే.. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం ఉండబోదని కేసీఆర్ అడ్వకేట్ వాదించారు. లీగల్ హైర్ ను ఇంప్లీడ్ చేయడం సమన్స్ కేసుకు మాత్రమే వర్తిస్తుందని కోర్టుకు నివేదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## భూగోళంపై భానుడి భగభగలు.!

### 2024లో గ్లోబల్ వార్మింగ్ హెచ్చరికలు జారీ
### 1.5 డిగ్రీలు అధికంగా సగటు భూ ఉపరితల ఉష్ణోగ్రతలు నమోదు
### చరిత్రలో తొలిసారి అని ప్రకటించిన 'సీ3ఎస్'
### గ్లోబల్ వార్మింగ్‌కు సమీపిస్తున్నామని హెచ్చరిక
### ఈ ఏడాది కూడా ఎండ ప్రచండమే..
### కర్బన ఉద్గారాలే ప్రధాన కారణమని స్పష్టీకరణ



విశాఖపట్నం:భానుడిప్రకోపానికిభూగోళం భగభగమండుతోంది. పెరుగుతున్న కాలుష్యం మానువాళిని ముప్పు ముంగిటకు నెట్టేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో వేసవి కాలం మొదలైంది. ఈ ఏడాది కూడా భానుడి భగభగలు తప్పవని ప్రపంచ ఉష్ణోగ్రతల డేటా ప్రొవైడర్ కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (సీ3ఎస్) వెల్లడించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. భూతాపం భారీగా పెరిగిందని ప్రకటించింది. అదేవిధంగా 2050 నాటికి ప్రీ ఇండస్ట్రియల్ లెవల్ ఉష్ణోగ్రతలు 2 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇప్పటికైనా మేలుకొని కర్బన ఉద్గారాల నియంత్రణకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా అడుగులు వెయ్యకపోతే ఉష్ణతాపాన్ని తట్టు కోవడం కష్టమని సీ3ఎస్ హెచ్చరించింది. 1850 నుంచి ఉష్ణోగ్రతల గణాంకాలు తీసుకుంటే... 2024ను అతి దుర్భరమైన (గ్లోబల్ వార్మింగ్) సంవత్సరంగా ప్రకటించింది.

### సముద్రాలు సైతం వేడెక్కుతున్నాయ్!

కేవలం భూతాపమే కాదు... సముద్రాలు సైతం వేడెక్కుతున్నాయని సీ3ఎస్ హెచ్చరించింది. అంటార్కిటికా, ఆస్ట్రేలియా మినహా అన్ని ఖండాంతర ప్రాంతాలు, సముద్రంలోని గణనీయమైన భాగాలు, ముఖ్యంగా ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రం, పశ్చిమ పసిఫిక్ మహాసముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు కూడా 2024లో రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. 2024లో ధ్రువ సముద్రంపై వార్షిక సగటు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత(ఎస్ఎస్‌టీ) రికార్డు స్థాయిలో 20.87 డిగ్రీలకు చేరుకుంది. ఇది 1991-2020 సగటు కంటే 0.51 డిగ్రీలు ఎక్కువగా ఉండటం గమనార్హం.

### 2025 మరో వేడి సంవత్సరం కాబోతోందా.?

ఈ ఏడాది కూడా 2024 మాదిరిగానే భానుడి భగభగలతో మండిపోయే సూచనలు ఆదిలోనే స్పష్టంగా కనిపించాయని సీ3ఎస్ వెల్లడించింది. జనవరి నెలాఖరు నుంచే వేసవిని తలపించేలా పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2 నుంచి 4 డిగ్రీలు గరిష్టంగా నమోదవుతుండటమే ఇందుకు సంకేతమని వెల్లడించింది. గత ఏడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కంటే 0.37 డిగ్రీలు పెరగగా.. ఈ ఏడాది జనవరిలోనే సగటు ఉష్ణోగ్రత 0.94 డిగ్రీలు పెరగడం అసాధారణ హెచ్చరికగా పరిశోధకులు భావిస్తున్నారు. 2015%-ు%24 మధ్య కాలంలో సాధారణం కంటే 0.3 డిగ్రీలు ఉష్ణోగ్రుతలు పెరిగి అత్యంత వేడి దశాబ్దంగా నమోదైందని.. ఉష్ణోగ్రత సగటు ఒక్కో డిగ్రీ పెరిగే కొద్దీ.. వడదెబ్బ మరణాల సంఖ్య 5 శాతం పెరిగే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

### సీ3ఎస్ ఏం చెప్పిందంటే..

' 1850 నుంచి భూ ఉపరితల ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు పొందింది.' సీ3ఎస్ పరిశోధనల ప్రకారం ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 15.10 డిగ్రీల సెల్సియస్.' 1991-2020 మధ్య సగటు 0.72 డిగ్రీల సెల్సియస్ కాగా, అది 2024లో 1.5 డిగ్రీలు అధికంగా నమోదైంది. ' గత 10 సంవత్సరాల ఉష్ణోగ్రతలను పరిగణనలోకి తీసుకుంటే 2024 అత్యంత గరిష్ట ఉష్ణోగ్రతల సంవత్సరం.' 2024 జూలై 24న రోజువారీ ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 17.16 డిగ్రీలు నమోదైంది. ఇదే ఇప్పటి వరకు చరిత్రలో అత్యంత ఉష్ణతాపం రోజుగా సీ3ఎస్ ప్రకటించింది.'2024లో వాతావరణంలో నీటి ఆవిరి మొత్తం కూడా రికార్డు స్థాయికి చేరుకుంది. 1991%-%2020 సగటు కంటే దాదాపు 5శాతం ఎక్కువగా వ్యాపించింది.

### ఎందుకిలా జరుగుతోంది?


శీతోష్ణస్థితి మార్పులు భయపెడుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచవ్యాప్త ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తోంది. దీనికి కారణం మానవ తప్పిదాలేనన్నది స్పష్టమవుతోంది. పెరుగుతున్న కాలుష్యం కారణంగా వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్... మొదలైన వాయువుల కారణంగా గ్లోబల్ వార్మింగ్ ప్రమాదంముంచుకొస్తోంది. గత ఏడాది భూమి వేడెక్కడానికి కారణమైన సీవో2 వంటి వాయు ఉద్గారాలు ఇప్పటికీ వాతావరణంలో రికార్డు స్థాయిలోనే ఉన్నాయని సీ3ఎస్ వెల్లడించింది. కర్బన ఉద్గారాలు అధికంగా విడుదల చేస్తున్న దేశాల జాబితాలో 29.18 శాతంతో చైనా అగ్రస్థానంలో ఉండగా.. అమెరికా (14.02 శాతం), భారత్ (7.09శాతం), రష్యా (4.65శాతం) ఆ తర్వాత స్థానాల్లో నిలిచాయి. వాతావరణంలోని గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలే మన వాతావరణాన్ని ప్రభావితం చేసే అతిపెద్ద అంశమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### భవిష్యత్తు వాతావరణం మనచేతుల్లోనే ఉంది

భూ ఉపరితల ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో వేడెక్కుడం చూస్తే వాతావరణం.. మానువాళికి తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లే. వాతావురణ మార్పుల కారణంగా సంభవించే వేడిగాలులు, సముద్ర మట్టాల పెరుగుదల, వన్యప్రాణులు అంతరించిపోవడం వంటి ప్రమాదాలు చాలా తీవ్రమయ్యే రోజులు ముందున్నాయి. మనం ఇప్పుడు దానికి అత్యంత చేరువలో ఉన్నాం. గాల్లో సీవో2, మీథేన్, సల్ఫర్ మోనాక్సైడ్ వాతావరణ సాంద్రతలు పెరుగుతూనే ఉన్నాయి. ఒక పాయింట్ సీవో2 దాదాపు 100 ఏళ్ల వరకు గాల్లో ఉంటుంది. మీథేన్ 400 ఏళ్లు ఉంటుంది. కాబట్టి.. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత అందరిది. 2024లో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన తుఫానులు, వరదలతోపాటు వడగాడ్పులు, కరువు, కార్చిచ్చు ఘటనలు సంభవించాయి. భూతాపం పెరిగే కొద్దీ ఈ తరహా ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉంటాయి. కాబట్టి కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించగలిగితే భూమి వేడెక్కడాన్ని తగ్గించగలం. ఇదే మన ముందున్న అతి పెద్ద సవాల్. చెట్ల కంటే.. సముద్రాలే అసలైన వాతావరణ పరిరక్షకులు. అందులో ఉండే మొక్కలు ఆక్సిజన్‌ని ఎక్కువగా అందిస్తున్నాయి. అందుకే సముద్రాలను సంరక్షించుకోవాలి.

## 'ఆరోగ్య భారతం' అత్యావశ్యకం

### 'మన్ కీ బాత్'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టికరణ
### దేశంలో స్థూలకాయుల సంఖ్య పెరిగిపోతుండడం ఆందోళనకరం
### ఒబేసిటీపై మనమంతా యుద్ధం చేయాల్సిందే
### వంటనూనెల వినియోగాన్ని కనీసం 10 శాతం తగ్గించుకోవాలి
### పది మందికి సవాలు విసురుతున్నా.. ఆ పది మందిలో ఒక్కొక్కరు
### మరో పది మందికి సవాలు విసరాలి
### వచ్చే నెల 8న నా సోషల్ మీడియా ఖాతాలను మహిళలకే అప్పగిస్తా
### వారు తమ విజయాలను అందులో పంచుకోవచ్చు



న్యూఢిల్లీ: దేశంలో స్థూలకాయుల సంఖ్య నానాటికీ పెరిగిపోతుండడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. ఒబేసిటీ నేడు అతిపెద్ద సమస్యగా మారిందని అన్నారు. దేశంలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు స్థూలకాయంతో బాధపడుతున్నట్లు పరిశోధనల్లో తేలిందని గుర్తుచేశారు. ఇండియాలో గత కొన్నేళ్లలో స్థూలకాయుల సంఖ్య రెండు రెట్లు పెరిగిందని చెప్పారు. ప్రధానంగా చిన్నారుల్లో స్థూలకాయ సమస్య విపరీతంగా పెరగడం నిజంగా ఆందోళనకరమేనని తెలిపారు. ఇండియా చక్కటి ఆరోగ్యకరమైన, దృఢమైన దేశంగా మారడం అత్యావశ్యకం అని ఉద్ఘాటించారు. ఆరోగ్య భారతం కోసం స్థూలకాయ సమస్యపై పోరాటం చేయాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ వంటనూనెల వినియోగాన్ని కనీసం 10 శాతం తగ్గించుకోవాలని సూచించారు. ఈ సూచన పాటించాలంటూ 10 మందికి తాను సవాల్ విసురుతున్నానని, ఆ 10 మందిలో ఒక్కొక్కరు మరో 10 మందికి ఇదే సవాల్ విసరాలని స్పష్టంచేశారు. ఈ శృంఖలాన్ని కొనసాగించాలని, అంతిమంగా ప్రజలంతా వంటనూనెల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని, తద్వారా ఆరోగ్యానికి ఎనలేని మేలు జరుగుతుందని పిలుపునిచ్చారు. ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత నీరజ్ చోప్రా సహా పలువురు ప్రముఖులు ఆడియో సందేశాన్ని ప్రధానమంత్రి ఈ సందర్భంగా వినిపించారు. స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి వారు ఇచ్చిన సలహాలు, సూచనలు ఇందులో ఉన్నాయి. ప్రధాని మోదీ ఆదివారం 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతరిక్షం నుంచి క్రీడల దాకా పలు అంశాలను ప్రస్తావించారు. ఆయన ఏం మాట్లాడారంటే...

మహిళల స్ఫూర్తిని గౌరవించుకోవాలి

"వేర్వేరు రంగాల్లో మన మహిళలు ఎన్నో విజయాలు సాధించారు. వారిచ్చిన స్ఫూర్తిని మనం గౌరవించుకోవాలి. వచ్చే నెలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోబోతున్నాం. ఈ సందర్భంగా భారతదేశ నారీశక్తికి నా సెల్యూట్. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 8వ తేదీన నా సోషల్ మీడియా ఖాతాలను మహిళా విజేతలకే అప్పగిస్తా. వారు తమ కార్యాచరణ, ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలు, అనుభవాలను అందులో పంచుకోవచ్చు. ప్రజలకు సందేశం ఇవ్వొచ్చు. ఇందులో మీరు పాల్గొనాలంటే నమో యాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోండి. నేడు ఎన్నో కీలక రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండడం సంతోషంగా ఉంది. 'ఒక్కరోజు సైంటిస్టు'గా మారడానికి విద్యార్థులు, యువత ప్రయత్నించాలి. ఈ నెల 28వ తేదీన నేషనల్ సైన్స్ డే సందర్భంగా రీసెర్చ్ ల్యాబ్‌లు లేదా ప్లానిటోరియమ్స్‌ను సందర్శించాలని కోరుతున్నా.

'ఇస్రో' సెంచరీ హర్షణీయం

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లు అభిమానులను అలరిస్తున్నాయి. ఎక్కడ చూసినా క్రికెట్ వాతావరణం, అభిమానుల సందడి కనిపిస్తోంది. క్రికెట్‌లో మన జట్టు సెంచరీ సాధిస్తే కలిగే ఆనందం అందరికీ తెలిసిందే. అంతరిక్ష రంగంలో మన దేశం ఇటీవలే సెంచరీ సాధించింది. గత నెలలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా) 100వ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు. స్పేస్‌సైన్స్‌లో నిత్యం కొత్త శిఖరాలను అధిరోహించాలన్న మన పట్టుదల, అంకితభావానికి ఇదొక ప్రతీక".

జింక మహిళ అనూరాధ రావు

అనూరాధ రావు గురించి మీకు చెప్పాలి. అండమాన్ నికోబార్ దీవుల్లో జంతువుల సంరక్షణ కోసం ఆమె ఎంతగానో శ్రమిస్తున్నారు. చిన్నప్పటి నుంచే జంతువుల సేవలో నిమగ్నమయ్యారు. జంతుజాలం సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేశారు. ప్రజలు ఆమెను 'జింక మహిళ' అని పిలుస్తుంటారు. వచ్చే నెలలో 'వరల్డ్ వైల్డ్‌లైఫ్ డే' నిర్వహించుకుంటాం. జంతుజాలం పరిరక్షణ కోసం శ్రమిస్తున్నవారిని ప్రోత్సహించండి" అని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఏకపక్ష నియామకం



రాజ్యాంగబద్ధ సంస్థల్లోకి తమకు తలలూపే మనుషులను జొప్పించి, వ్యవహారాలను తనకు అనుకూలంగా మార్చుకునే మంత్రాంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాలా ఏళ్లుగా నడుపుతోంది. తాజాగా వివాదాస్పదం అయిన కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం ఆ తంతుకు కొనసాగింపు. ఏకపక్ష నియామకానికి అవకాశం ఇచ్చే విధంగా చట్టంలోనే మార్పు తెచ్చిన బిజెపి, దాని మీద అత్యున్నత న్యాయస్థానంలో కేసు నడుస్తుండగానే ఆగమేఘాల మీద కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ని నియమించటం అప్రజాస్వామికం. కోర్టులో వ్యాజ్యం తేలేదాకా నియామకంపై వేచి చూద్దామని ప్రతిపక్ష నేత సూచించినా, దానిని పెడ చెవిని పెట్టటం కేంద్రం ఏకపక్ష ధోరణికి నిదర్శనం. ఇటీవల దేశంలో ఏ ఎన్నిక జరిగినా కేంద్ర ప్రభుత్వ తీరు మీదా, ఎన్నికల కమిషన్ వ్యవహార శైలి మీదా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ సాక్షాత్తూ ప్రధానమంత్రి మోడీ విద్వేష వ్యాఖ్యలు చేసినా ఏమాత్రం చలించని ఎన్నికల సంఘం-ప్రతిపక్ష నేత చిన్న ఉల్లంఘనకు పాల్పడ్డా తీవ్రంగా స్పందించింది. మతాల మధ్య చిచ్చు పెట్టేలా ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షా చేసిన ప్రసంగాలపై సిపిఎం, ఇతర పార్టీలూ ససాక్ష్యంగా ఫిర్యాదు చేసినా, కట్టడికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో అసాధారణంగా పెద్ద సంఖ్యలో ఓటర్లు చేరటంపై అభ్యంతరాలు, అనుమానాలూ వ్యక్తం చేసినా ఎన్నికల సంఘం కిమ్మనలేదు. ఓడిన వారు చేసేవన్నీ ఆధారాలు లేని ఆరోపణలే అని కొట్టి పారేసింది తప్ప-అలాంటి అనుమానాలకు తావిచ్చిన పరిస్థితులపై కనీస పరిశీలన చేయలేదు. ఇలాంటి సంఘటనల వల్ల ఎన్నికల కమిషన్ నిబద్ధత, నిష్పాక్షికత పట్ల అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రత, పారదర్శకతలపై అనుమానాలూ, ఆరోపణలూ తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయటం ఆ సంస్థల బాధ్యత. నమ్మకం సడలిపోని విధంగా ప్రవర్తించటం కేంద్ర పాలకుల కనీస నైతికత. కానీ, మోడీ ప్రభుత్వం నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న తరహాలోనే వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాల మీద తిరిగి గద్దింపులకు దిగుతోంది. చట్టసభలకు సత్తువను, ప్రజాస్వామ్యానికి విలువనూ చేకూర్చే ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగే ఎన్నికల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అన్ని పార్టీలూ, అర్హత గల వ్యక్తులూ ఎన్నికల్లో పాల్గొనటానికి భయాలూ ప్రలోభాలూ లేని పరిస్థితుల్లో పౌరులు ఓటుహక్కు వినియోగించుకోవటానికి సమాన అవకాశాల్ని కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది. ఒక పార్టీకో, అధికారానికో తలూపే గంగిరెద్దు బాపతు అధికారులతో నిష్పాక్షిక నిర్వహణ సాధ్యం కాదు. ఏ అధికార బలానికీ భయపడని, తలొగ్గని నిబద్ధులే ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలి. రాజ్యాంగబద్ధంగా అలాంటి అధికారమూ, బాధ్యత ఎన్నికల సంఘానికి దఖలు పడినప్పటికీ-దాని నిష్పాక్షికతకు, స్వేచ్ఛకు దెబ్బ కొట్టేలా మోడీ సర్కారు చట్టం తీసుకొచ్చింది. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక సిఫార్సు కమిటీలో గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండేవారు. ఆ కూర్పులో సిజెఐ స్థానే కేంద్రమంత్రిని చేర్చుతూ, బిజెపి తెచ్చిన చట్టం వివాదాస్పదం అయింది. ముగ్గురిలో ఇద్దరు అధికార పక్షానికి చెందినవారే కాబట్టి-సహజంగానే కమిషనర్ల నియామకంలో వారి మాటే చెల్లుబాటు అవుతుంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై ఆ మర్నాడే విచారణ ఉన్నప్పటికీ, బిజెపి కనీస విలువ పాటించకుండా అత్యవసర నియామకానికి దిగింది. కమిటీలో సభ్యుడిగా ఉన్న రాహుల్ గాంధీ అభిప్రాయానికి విలువ ఇవ్వకుండా మోడీ, అమిత్‌షా జోడీ సిఫార్సు చేయటం, రాష్ట్రపతి ఆమోదించటం, జ్ఞానేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించటం వెంటవెంటనే జరిగిపోయాయి. ఈ హడావిడి తతంగంలో తమ మాట చెల్లుబాటు కావాలన్న కమలనాథుల స్వార్థం తప్ప మరొకటి కనపడదు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం వ్యవహరిస్తే వ్యవస్థలు భ్రష్టు పడతాయి. ఇప్పటికే ప్రమాదకరంగా ఆవరించి ఉన్న మోడీ సర్కారు నిరంకుశ, అప్రజాస్వామిక ధోరణులకు అడ్డుకట్ట వేయడం ప్రజల, ప్రజాస్వామిక వాదుల కర్తవ్యం.

# 8మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్లకు గాలం వేస్తున్నారు : కెటిఆర్



హైదరాబాద్ : రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ దుర్ఘటనపై కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిదిమంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనన్నారు. జరిగిన ఘోర దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రికే సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటుంది ? రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతుంది ? అని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలను చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా ? అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా ? అని నిప్పులుచెరిగారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున్నవారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచిపోయి %ొ% ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా ? అని దుమ్మెత్తిపోశారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిదిమందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన ముఖ్యమంత్రిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడతారని ఎక్స్ వేదికగా కెటిఆర్ హెచ్చరించారు.

# అసెంబ్లీలో నిరసనలకు దిగిన సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యేలు



లక్నో : ఉత్తరప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు గత ఐదు రోజులుగా కొనసాగుతున్నాయి. నేడు ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ పరోక్షంగా సమాజ్‌దివాది పార్టీ నేత ములాయం సింగ్ యాదవ్‌నుద్దేశించి కామెంట్ చేశారు. దాదాపు పదకొండేళ్ల క్రితం ములాయంసింగ్ ఓ ర్యాలీలో అత్యాచారాలపై మాట్లాడారు. అమ్మాయిలపై అత్యాచారాలు చేస్తే.. మరణశిక్ష విధించడం తప్పు అని ఆయన వ్యాఖ్యానించారు. 'అబ్బాయి తప్పులు చేస్తారు. అయితే మరణశిక్ష విధిస్తారా? అని ముంబైలో అత్యాచార నిందితులపై విధించిన శిక్షపై స్పందించి ములాయం ఆ సమయంలో కామెంట్ చేశారు. అయితే ములాయం చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యల్ని అప్పుడు ముంబై కోర్టు కూడా తప్పు పట్టింది. గతంలో ములాయం చేసిన 'అబ్బాయిలు తప్పు చేస్తారు' అన్న కామెంట్‌ను యుపి డిప్యూటీ సిఎం నేడు అసెంబ్లీలో ప్రస్తావించారు. బడ్జెట్ సెషన్ సందర్భంగా బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ.. 'మీ నేతాజీ (ములాయం సింగ్ యాదవ్) చెప్పినట్లు మీరు పాటిస్తారు. అనుసరిస్తారు అది సరైనదేనా? గతంలో ములాయం చేసిన 'అబ్బాయిలు తప్పు చేస్తారు' అని ఆయన చేసిన ప్రకటనతో మీరు కూడా ఏకీభవిస్తారా?' అని ఆయన ఎస్‌పి ఎమ్మెల్యేలను ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యేలు ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అసెంబ్లీలనే డిప్యూటీ సిఎం వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసనలకు దిగారు. డిప్యూటీ సిఎం తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకని క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దీంతో విధాన సభ స్పీకర్ సతీష్ మహనా జోక్యం చేసుకుని.. ఎస్‌పి ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వెళ్లాల్సిందిగా ఆదేశించారు.

# రామేశ్వరంలో మత్స్యకారుల నిరవధిక సమ్మె




చెన్నై : తమిళనాడులోని రామేశ్వరంలో మత్స్యకారులు సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. శ్రీలంక నేవీ నిర్బంధంలో ఉన్న మత్స్యకారులను, పడవలను వంటనే విడుదల చేయాలని మత్స్యకారుల సంఘం డిమాండ్ చేస్తోంది. 700కిపైగా బోట్‌లను హార్బర్‌లో నిలిపివేయడంతో రామేశ్వరంలోని ఫిషింగ్ హార్బర్ నిర్మానుష్యంగా మారింది. శ్రీలంక నేవీ నిర్బంధించిన బందీలను వెంటనే విడిపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు రామేశ్వరం మత్స్యకారుల సంఘం కార్యదర్శి సగాయం పేర్కొన్నారు. మత్స్యకారుల బోట్లను వేలం వేయకుండా చూడాలని కోరారు. గత శనివారం రామేశ్వరం నుండి 440 బోట్లలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. పాల్క్‌బే సముద్ర ప్రాంతంలో చేపల వేట సాగిస్తుండగా, శ్రీలంక నేవీ అధికారులు పెట్రోలింగ్ బోట్‌లో అక్కడికి చేరుకున్నారు. అంతర్జాతీయ సముద్ర సరిహద్దును దాటారంటూ 5 పడవలను, 32 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నారు. భారతీయ మత్స్యకారులను శ్రీలంకనేవీ అదుపులోకి తీసుకుంటున్న ఘటనలు పెరగడంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం సంయుక్త కార్యవర్గాన్ని (జెడబ్ల్యుజి) సమావేశపరచాలని విదేశాంగమంత్రి జై శంకరకు రాసిన లేఖలో పేర్కొన్నారు. గత జనవరి నుండి 131 మంది తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నేవీ అదుపులోకి తీసుకుంది. 18 బోట్లను స్వాధీనం చేసుకుంది.

# ఫ్రాన్స్‌లోని రష్యా దౌత్య కార్యాలయంలో పేలుడు



పారిస్ : ఫ్రాన్స్‌లోని మార్సెయిల్ సిటీలోని రష్యా దౌత్య కార్యాలయంలో సోమవారం పేలుడు సంభవించింది. భవనం లోపల పేలుడు జరిగినట్లు రష్యా కాన్సుల్ జనరల్ స్టానిస్లావ్ ఒరాన్స్కి ధృవీకరించారు. రష్యా దౌత్య కార్యాలయంలో పేలుడు వినిపించిందని, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలంలో ఉన్నారని ఫ్రాన్స్ మీడియా వెల్లడించింది. గుర్తుతెలియని దుండగులు దౌత్యకార్యాలయంలోకి రెండు మోలోటోవ్ కాక్టెయిల్‌లను విసిరారని తెలిపింది. ఘటనాస్థలికి సమీపంలో దొంగిలించిన కారు కూడా లభ్యమైనట్లు పేర్కొంది. ప్రాణనష్టం జరగలేదని, పోలీస్ అధికారులు ఆప్రాంతాన్ని చుట్టుముట్టారని తెలిపింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక ఆపరేషన్‌కు మూడేళ్లు పూర్తవుతున్న వేళ ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనను ఉగ్రవాద దాడిగా అనుమానిస్తున్నామని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఫ్రాన్స్ అధికారులను కోరింది.

# వాక్కాలుష్యం



మాటల గురించి చెప్పడమంటే, మాటలు కాదుగాని, మాటల గురించి కాస్త మాట్లాడుకుందాం. మాటలు రకరకాలు. ఇతరుల మనసులను గాయపరచే ఈటెల్లాంటి మాటలుబీ గాయపడ్డ మనసులకు ఊరటనిచ్చే ఊరడింపు మాటలుబీ ఎదుటివారిని మునగ చెట్టెక్కించే మెరమెచ్చు మాటలుబీ జనాలను ఇట్టే బోల్తా కొట్టించే బురిడీ మాటలుబీ సొంత డప్పు మోగించుకోవడంలో కోటలు దాటే మాటలుబీ కపటబుద్ధులాడే కల్లబొల్లి మాటలుబీ బుద్ధిహీనుల పొల్లు మాటలుబీ ఈర్ష్యాళువుల ద్వేషపు మాటలుబీ ఉబుసుపోవడానికి చెప్పుకొనే ఊకదంపుడు మాటలు–మాటల గురించి చెప్పుకోవాలంటే, ఇలా ఎన్ని మాటలైనా ఉంటాయి. మాటలాడే తీరును బట్టి మనిషిని అంచనా వేయవచ్చు. ఎంతటి స్ఫురద్రూపులైనా కావచ్చుబీ మరెంతటి నానాలంకారభూషితులైనా కావచ్చుబీ భాషణ నైపుణ్యం కొరవడితే మాత్రం ఎన్ని ఆభరణాలను దిగేసుకున్నా, ఎన్ని అలంకారాలు చేసుకున్నా, ఎవరూ పట్టించుకోరు. 'కేయూరాణి న భూషయంతి పురుషం హారాః న చంద్రోజ్జ్వలాః/ న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజాః/ వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే/ క్షీయంతేఖిల భూషణాని సతతం వాగ్భూషణం భూషణం' అన్నాడు భర్తృహరి. ఇదే శ్లోకాన్ని ఏనుగు లక్ష్మణకవి 'భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగద తార హారముల్/ భూషిత కేశ పాశ మృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్/ భూషలు గావు పురుషుని భూషితు జేయు పవిత్రవాణి వా/గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించునన్నియున్' అని తెలుగులోకి అనువదించాడు. మనకు 'వేషభాషలు' అనే పదబంధం ఉంది. వేషం ఒక్కటే చాలదు, అందుకు తగిన భాష కూడా ఉన్నప్పుడే రాణిస్తుంది. దర్పానికి చిహ్నమైన భుజకీర్తులు, మెడలో ధగధగలాడే సువర్ణహారాలు, కేశపాశాలకు సొగసైన అలంకారాలు, శరీరాన్ని ఘుమఘుమలాడించే పన్నీటి స్నానాలు, ఒంటికి పూసుకునే మైపూతలు – ఇవేవీ మనిషికి అలంకారాలు కాలేవు. సంస్కారభరితమైన, సందర్భోచితమైన మృదువాక్కులే మనిషికి అసలైన ఆభరణాలు. భర్తృహరి సారాంశం ఇదే! అసమాన పదసంపద, అనర్గళ వక్తృత్వ ప్రాభవం, అన్నింటికీ మించి బహిరంగ వేదికలపై వాక్కుకు తగిన అభినయ చాతుర్యం వంటి ప్రతిభా పాటవాలెన్ని ఉన్నా, కించిత్ సందర్భశుద్ధి కూడా ఉండాలి. అప్పుడు మాత్రమే వాగ్భూషణం మిలమిలలాడుతుంది. సమయ సందర్భాలను పట్టించుకోకుండా, నోటికొచ్చినట్లు మాట్లాడితే సభలలో రసాభాస తప్పదు. పద్మభూషణ పద్మవిభూష్యణాది సగౌరవ భూషణాలు ఎన్ని ఉన్నా, సందర్భశుద్ధి లేని వాచాలత ప్రదర్శించినట్లయితే, సదరు మనుషుల వాగ్భూషణం వెలవెలబోతుంది. అనవసర ప్రసంగాలు, అసందర్భ ప్రలాపాలు, పరుష పదప్రయోగాలు వాగ్భూషణానికి కిలుములా పట్టి, దానిని వెలవెలబోయేలా చేస్తాయి. వాగ్భూషణం వన్నె తరగకుండా ఉండాలంటే, ఎప్పుడు మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో, ఎప్పుడు మౌనం పాటించాలో తెలుసుకోగల ఇంగితం కలిగి ఉండాలి. సూక్ష్మంగా ఈ లక్షణాన్ని వాగ్వివేకం అనవచ్చు. వాగ్వివేకం కలిగినవాళ్లు లోకంలో ఉత్తములుగా, ఉన్నతులుగా సముచిత గౌరవం పొందుతారు. 'మాట్లాడటం కన్నా మౌనంగా ఉండటమే సురక్షితం' అన్నాడు గ్రీకు తత్త్వవేత్త ఎపిక్టీటస్. మనోభావాల శకంలో ఆయన సలహా పాటించదగినదే! 'మౌనేన కలహం నాస్తి' అని మన పూర్వ సుభాషితం కూడా చెబుతోంది. అయినా, మాట్లాడక తప్పని పరిస్థితులు ఎదురైనప్పుడు ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో తెలుసుకోవడమే వాగ్వివేకం. ఇదే సంగతిని 'అనర్గళ వాగ్ధార కన్నా మాట్లాడటంలో విచక్షణ ముఖ్యం' అని ఇంగ్లిష్ రాజనీతిజ్ఞుడు ఫ్రాన్సిస్ బేకన్ ఏనాడో చెప్పాడు. 'సకాలంలో పాటించే మౌనం వాగ్ధాటి కంటే గొప్పది' అని ఇంగ్లిష్ కవి మార్టిన్ టప్పర్ అన్నాడు. విచక్షణ లోపించిన మాటలు మాట్లాడేవారు ఎంతటి ఘనసంపన్నులైనా సమాజం నుంచి గౌరవ మర్యాదలను సంపాదించుకోలేరు. వాగ్ధాటికి, వాచాలతకు ఉన్న విభజనరేఖను తెలుసుకుంటే చాలు – మాటలాడే కళలో రాణించడం పెద్ద కష్టమేమీ కాదు. ఇంత చిన్న సంగతి తెలుసుకోలేకపోవడం వల్లనే ప్రజాజీవితంలో ఉన్న నానా రంగాల ప్రముఖులు అనవసర ప్రసంగాలతో, అసందర్భ ప్రలాపాలతో అభాసుపాలవుతున్న సందర్భాలు ఇటీవలి కాలంలో తరచుగా తారసిల్లుతున్నాయి. ఇదొక పరిస్థితి అయితే, వాగ్దూషణా దురితచరితుల సంఖ్య కూడా సమాజంలో పెచ్చరిల్లుతోంది. ముఖ్యంగా రాజకీయ, వినోదరంగాల్లో వాక్కాలుష్యం దుర్భరంగా మారి, సామాన్యులకు మనశ్శాంతి లేకుండా చేస్తోంది. వాక్కాలుష్య ప్రభావం ఏ స్థాయిలో ఉందో ఇటీవల వస్తున్న సినిమాలు, టీవీ కార్యక్రమాలు, ఓటీటీ ప్రదర్శనలు చూస్తే, ఇట్టే అర్థమైపోతుంది. 'ఆది నుంచి ఆకాశం మూగది/ అనాదిగా తల్లి ధరణి మూగది/ నడుమ వచ్చి ఉరుముతాయి మబ్బులు/ నడమంత్రపు మనుషులకే మాటలు/ ఇన్ని మాటలు' అన్నారు వేటూరి. నడమంత్రపు సిరివర్గం, మిథ్యామేధావి వర్గంలోని మనుషుల వల్లనే సమాజంలో వాక్కాలుష్యం ప్రబలుతోంది. పర్యావరణంలోని నానా రకాల కాలుష్యాల నివారణ కోసం ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు తమ వంతు చర్యలు చేపడుతూనే ఉన్నాయి. అయితే, వాక్కాలుష్య నివారణ చర్యలు తీసుకునే నాథులే కరవయ్యారు. వాక్కాలుష్య నివారణతోనే వాగ్భూషణానికి పునర్వైభవం సాధ్యం.

# పట్టభద్రుల్లో మైనారిటీ ఓట్లే కీలకమా?



ప్రస్తుతం జరుగబోతున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నమోదు కోసం చివరి వరకు ఇచ్చిన అవకాశంలో మొత్తం 3 లక్షల 80 వేల పైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇందులో దాదాపు 50 నుండి 60 వేల వరకు మైనారిటీ ఓట్లు ఉన్నాయని ఓటరు లిస్టులు చెబుతున్నాయి. త్వరలో జరగబోయే ఎన్నికలలో వీరు కీలకం కాబోతున్నారని కొన్ని సర్వే లెక్కల ద్వారా తెలుస్తుంది. ఈ మధ్య మైనారిటీ వర్గ విద్యావంతుల టిం కరీంనగర్ ఎంఎల్‌సి నియోజకవర్గంలోకి వచ్చే అన్ని జిల్లాలలోని యువత, అధ్యాపకుల శాంపిల్ సర్వే, మైనారిటీ వర్గ పెద్దలు, విద్యార్థులు అభిప్రాయాల ద్వారా జరిపిన కొన్ని విశ్లేషనల్లో తేలిన విషయం వలన చివరికి మైనారిటీ ఓట్లు గెలుపోటములను తారుమారు చేయబోతున్నారు. ఈ నియోజక వర్గ పరిధిలో మొత్తం నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 13 నూతన జిల్లాలున్నాయి. ఇందులో ముస్లిం ప్రాబల్యం ఉన్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, బైంసా, బోధన్, జగిత్యాల, కోరుట్ల లాంటి పట్టణాల్లోని యువత ప్రభావం చూపనుంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎంఎల్‌సి కోసం పోటీపడుతున్నది మొత్తం 56 మంది. అయితే ఇందులో నలుగురే చివరి వరకు పోటీలో ఉండవచ్చు. అయితే ముస్లిం వర్గం సెక్యులర్ పార్టీలకు, సెక్యులర్ వ్యక్తులకే మద్దతిస్తాయి. కాబట్టి ప్రతిసారి దాదాపు కాంగ్రెస్ పార్టీకు, బిఆర్ఎస్ పార్టీకే మద్దతుగా నిలిచాయి. ఈసారి వీరు ఏవరికి మద్దతిస్తారనేది సాధారణ జనాలకు అంతుపట్టడం లేదు. పోటీలో ఉన్న ముఖ్యనాయకులు సైతం వీరి నాడీపట్టలేకపోతున్నారు. కొందరు తమకే అనుకూలంగా ఉంటారని భావిస్తున్నప్పటికీ చివరికి వారి అంచనాలు తారు మారయ్యే సందర్భాలున్నాయి. వాటిని ఒకసారి పరిశీలించినట్లయితే ఈసారి బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిని ప్రకటించక పోవడంతో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటారని అనుకుంటే అది ఈసారికి మాత్రం అనుమానంగానే ఉంది. దీనికి కారణం కొన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ముస్లిం వర్గం నుండే స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉండి సాధ్యమైనంత వరకు ఓట్లకోసం ప్రయత్నం నడుస్తుంది. గెలవకున్నా సరే ఓట్లు మాత్రం తప్పకుండా చీలిపోతాయి. దీనితో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా మైనారిటీ ఓట్లు పడనున్నాయి. తాను చేసిన సేవా కార్యక్రమాల వలన కొందరు ప్రజలు, బిఆర్ఎస్ పార్టీలోని మైనారిటీ వర్గం ఈయనకు అనుకూలంగా ఉంది. ఇలా మైనారిటీ ఓట్లు చీలుతుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి కొంతమేరకు నష్టమే జరుగుతుంది. మరొక విషయమేమంటే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, మంత్రులు చొరవ తీసుకొని మైనారిటీ నాయకులతో ఎన్నో సభలు నిర్వహిస్తున్నప్పటికీ అసలు గ్రాడ్యుయేట్ ఓటర్లు, విద్యావంతులు కాకుండా పార్టీ కార్యకర్తలతో సభలు నిర్వహిస్తున్నామనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. దీనికితోడు కాంగ్రెస్ అభ్యర్థికి ముందునుండి మైనారిటి వర్గ నాయకులతో పెద్దగా పరిచయాలు లేకపోవడంతో అనుకున్నంత శాతం ఓట్లు రాకపోవచ్చని అంచనా! ఈ కారణాలతో 30 నుండి 40 వేల ఓట్ల ప్రభావంతో గెలుపోటమి తారుమారు కావచ్చు! ఆదే సందర్భంలో ఆల్ ఇండియా పార్టీ తరపున పోటిలో ఉన్న బిఆర్ఎస్ నాయకుడు రవీందర్ సింగ్‌కు మైనారిటీ ఓట్లు అధిక శాతం వచ్చినట్లైతే సింగ్ గెలిచే అవకాశాలు కూడా పెరిగిపోతాయి. దీనికి తోడు రవీందర్ సింగ్ మరో వర్గం ఓట్ల కోసం మరికొంత కష్టపడాల్సి ఉంటది. ఇలా వీరిద్దరికి కాకుండా మైనారిటీ ఓట్లు స్వతంత్రంగా నిలబడ్డ ముస్లిం అభ్యర్థికి పడతాయని చాలా మంది నమ్ముతున్నప్పటికీ వాస్తవంగా తేలిన విషయమేమంటే ఈయనకి కూడా మొత్తం ఓట్లు పడవు. గెలిచే అవకాశం లేదని, ఓటు వృథా చేయవద్దని కొందరు ముఖ్య మైనారిటీ నాయకుల హితబోధతో ముస్లిం అభ్యర్థికి మొత్తం ఓట్లు రాలేని పరిస్థితి నెలకొంది. ఓట్లు వేసేది విద్యావంతులు, పట్టభద్రులు కావున చాలా తెలివిగా ఆలోచించి గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి వైపే చివరకు మొగ్గు చూపుతారని తెలుస్తుంది. బిసి అభ్యర్థుల తరపున ముగ్గురు నలుగురు బలమైన అభ్యర్థులు పోటీలో ఉండడం వలన బిసి వర్గం ఓట్లు ఖచ్చితంగా ఒకే అభ్యర్థికి రావడం కష్టమే! ఇందులో ఒక అభ్యర్థి బహుజన సమాజ్ పార్టీ తరపున గట్టి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఈ వర్గ అభ్యర్థులు మైనారిటీ ఓట్ల మీద ధ్యాస పెట్టలేకపోతున్నారు. ఇలా ప్రధాన పోటీదారులు ప్రణాళిక లేకుండ, ఓట్లను పొందలేక గెలిచే అవకాశం ఉన్నవారు కూడా ఓటమి చవిచూడవచ్చు! దాదాపు 50 వేల పైన అధిక సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓట్లు ఒకే అభ్యర్థికి వచ్చినట్లైతే వంద శాతం విజయాన్ని ముద్దాడవచ్చు. ఈ లెక్కను పసిగట్టలేని సదరు అభ్యర్థులు మైనారిటీ ఓట్లను రాబట్టడంలో ఇప్పటి వరకైతే సఫలం కాలేదనే చెప్పాలి. అందరూ పైపైనే ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి లేదా మాజీ మేయర్ సింగ్ గట్టి ప్రయత్నం చేస్తే అధిక శాతం మైనారిటీలు ఒకే వైపు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీరెవరూ ఆ ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వాన్ని పాలిస్తుంది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా కాంగ్రెస్ అభ్యర్థి నూతనంగా రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు. కావున ఈ విషయంపై దృష్టి పెట్టలేకపోతున్నారు. మైనారిటీ శాఖ మంత్రి లేకపోవడం కూడా కొంతమేరకు కారణం కావచ్చు. మరొక విచిత్రమేమంటే చాలా చోట్ల సభలలో పార్టీలకు సంబంధించిన మైనారిటీ కార్యకర్తలు తరలివస్తుంటే ఎవరికి వారు పక్కా గెలుస్తామని ధీమాలో ఉన్నారు. కాని నిజమైన పట్టభద్రులు ఆ సభలలో లేరనేది గుర్తించలేకపోతున్నారు. మైనారిటీ వర్గంలోని విద్యావంతులతో, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నాయకులను ఒప్పించే ప్రయత్నం చేయగలిగితే ప్రధాన పోటీదారులకు ఫలితం ఉంటుంది.

# కొత్త రాజకీయ శకంవైపు జర్మనీ



కొత్త రాజకీయ శకానికి నాంది పలకడానికి దాదాపు 60 మిలియన్ జర్మన్లు ఆదివారం (ఫిబ్రవరి 23) ఎన్నికల్లో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. 27 దేశాలతో కూడిన యూరప్ యూనియన్‌లో అత్యంత బలోపేతమైన దేశం జర్మనీయే నాటోకు నాయకత్వం వహిస్తోంది. రష్యాతో యుద్ధం సాగిస్తోన్న ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేసే ప్రధాన దేశాల్లో జర్మనీ రెండోది. మొత్తం 84 మిలియన్ జనాభా కలిగిన జర్మనీలో 59.2 మిలియన్ మంది ఓటర్లు ఉన్నారు. ఇంత ప్రాధాన్యం కలిగిన జర్మనీలో కొత్త రాజకీయ పరిణామాలు ఏర్పడనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మిత్రదేశాలు జర్మనీ అంతర్జాతీయ పాత్రలో ఓటు విలువ ఏమిటో నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఆర్థిక సంక్షోభంతోపాటు అక్రమ వలసలతో సతమతమవుతున్న జర్మనీలో ఈసారి ఎన్నికలు ఆయా పార్టీలకు అగ్నిపరీక్ష కానున్నాయి. 2010 దశకంలో జర్మనీలోకి వలసలు పోటెత్తడం రానురాను తీవ్ర సమస్యగా పరిణమించింది. దీంతో అక్రమ వలసలను అరికట్టడంతోపాటు శరణార్థుల గుర్తింపు నిబంధనలు కఠినతరం చేయాలన్న డిమాండ్లు తెరముందుకు వస్తున్నాయి. గత ఏడాది నవంబరు 6న జర్మనీ సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయినప్పటి నుండి మైనారిటీ ప్రభుత్వానికి జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ నాయకత్వం వహిస్తున్నారు. డిసెంబర్‌లో జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ పార్లమెంట్ విశ్వాసం కోల్పోయిన సంగతి తెలిసిందే. 733 మంది సభ్యులున్న సభలో ఆనాడు ఓటింగ్ జరగ్గా, ఆయనకు అనుకూలంగా కేవలం 207 ఓట్లే వచ్చాయి. వ్యతిరేకంగా 394 మంది ఓటేశారు. 116 మంది గైర్హాజరయ్యారు. మెజారిటీకి 367 కావలసి ఉంది. నిర్ణీత సమయం కంటే ఏడు నెలల ముందుగా అంటే ఫిబ్రవరిలో ఎన్నికలు జరపడానికి ప్రధాన పార్టీలన్నీ అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆదివారం (ఫిబ్రవరి 23) జర్మనీలో ఎన్నికలు జరపడానికి అంతా సిద్ధమైంది. ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తయారయ్యాయి. ఈసారి క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్ (సిడియు) అధినేత ఫ్రిడిష్ మెర్జ్, సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నేత, మాజీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్, ఎఎఫ్‌డి పార్టీ నాయకురాలు ఎలీస్ వీడెల్, ది గ్రీన్స్/ అలయన్స్ 90 పార్టీ సారథి రాబర్ట్ హబెక్, ది సారా వాగెన్ కనెక్ట్ రీజన్ అండ్ జస్టిస్ పార్టీ (బిఎస్‌డబ్లు) సహ వ్యవస్థాపకురాలు సారా వాగెన్ కూడా పోటీలో ఉన్నారు. వీరిలో ఎఎఫ్‌డి నాయకురాలు ఎలీస్ వీడెల్, బిఎస్‌డబ్లు సహ వ్యవస్థాపకురాలు సారా మహిళా అభ్యర్థులు, వీరిలో ఎఎఫ్‌డి నాయకురాలు ఎలీస్ వీడెల్‌కు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతు ఉంది. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇటీవల మ్యూనిక్‌కు వచ్చినప్పుడు ఈమెతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యువతలో ఈమెకు పెద్ద క్రేజ్ ఉంది. వలసలు, ఇమ్మిగ్రేషన్‌కు విరుగుడుగా రిమిగ్రేషన్ (తిరిగి పంపేయడం) చట్టాన్ని తీసుకొస్తానని, జర్మనీపై రష్యా ఆంక్షలు ఎత్తివేసేలా కృషి చేస్తానని, ధ్వంసమైన నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్‌ను పునరుద్ధరిస్తానని ఎన్నికల హామీలు గుప్పించారు. పర్యావరణ ఉద్యమ నేతగా ప్రఖ్యాతి వహించిన 55 ఏళ్ల రాబర్ట్ హబెక్, గతం లో షోల్జ్ ప్రభుత్వంలో వైస్ ఛాన్సలర్‌గా, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. పునరుత్పాదక ఇంధన విధానాలకు పట్టం కడతానని, అధికారంలోకి వస్తే ఉక్రెయిన్‌కు సాయం కొనసాగిస్తానని, అణువిద్యుత్ శక్తి ఉత్పత్తిని తగ్గిస్తానని, పవన విద్యుత్‌ను పక్కన బెడతానని ఎన్నికల ప్రచారం సాగించారు. రష్యాకు మద్దతు పలుకుతూ తూర్పు జర్మనీలో బలమైన ఓటు బ్యాంకు సాధించిన ది సారా వాగెన్ కనెక్ట్ రీజన్ అండ్ జస్టిస్ పార్టీ అభ్యర్థి సారా వాగెన్ కనెక్ట్ తమ పార్టీ ఎఎఫ్‌డికి అసలైన ప్రత్యామ్నాయ పార్టీ అని చెబుతున్నారు. అయితే ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు అనుకూలంగా తమ వైఖరి కనిపిస్తుండటంతో ఈ పార్టీ గెలుపు అవకాశాలు సందేహంగా తయారయ్యాయి. క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్ (సిడియు) అధినేత ఫ్రిడిష్ మెర్జ్ వైపు ఎక్కువ మంది మొగ్గ చూపే వీలుంది. 69 ఏళ్ల మెర్జ్ 2002లో ఏంజెలా మెర్కల్ ప్రభుత్వంలో పనిచేశారు, తరువాత రాజకీయాలను వదిలేసి అనేక పెట్టుబడుల బ్యాంకుల బోర్డుల్లో పనిచేశారు. తరువాత మళ్లీ సిడియు పార్టీలో చేరి పార్టీ నాయకత్వ పోరులో 2018లో మెర్కెల్, 2021లో ఆర్మిన్ లాసెట్ చేతిలో ఓటమి పొందారు. దేశ సరిహద్దులను పటిష్టం చేస్తానని, వలసలను కట్టడి చేసేలా శరణార్థి నిబంధనలను కఠినతరం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని, సంక్షేమ పథకాల కోసం 50 బిలియన్ యూరోలను ఖర్చు చేయిస్తానని ఎన్నికల హామీలు గుప్పించారు. సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నేత అయిన ఓలాఫ్ షోల్జ్ ఇప్పటికి మూడేళ్లకు పైగా దేశ ఛాన్సలర్‌గా సేవలందించారు. అయితే కూటమి సర్కార్‌ను నిలబెట్టుకోలేకపోయారు. రెండు నెలల క్రితం బలపరీక్షలో ఓడిపోయారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రత్యక్షంగా జర్మనీ ఆర్థిక వ్యవస్థపై విపరీత ప్రభావం చూపించడంతో షోల్జ్ ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతింది. అది చివరకు కూలడానికి కారణమైంది. ఫ్రెడరిక్ మెర్జ్ సారథ్యంలోని క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్ (సిడియు), మార్కస్ సోడర్ సారథ్యంలోని క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సిఎస్‌యు) కూటమి ఈసారి ప్రజాభిమానంగా బరిలో దిగుతున్నాయి. ఈసారి ఈ కూటమికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పుడు ఈ ఎన్నికల్లో వలసలు, ఆర్థిక వ్యవస్థ మాత్రమే ప్రధాన అంశాలుగా ఉన్నాయి. జర్మనీ పార్లమెంట్ పీఠం ( బండేస్టాగ్) పై కూర్చునేది ఎవరనే అంశం ఇప్పుడు జర్మనీ అంతటా తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.